RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | మంగళవారం, జూన్ 16, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 56 | పేజీలు: 8 | వెల : రూ.1



ఎగుమతి రకాల వరి సాగుపై రైతులకు

## విస్తృత అవగాహన కల్పించాలి

కేబినెట్ సబ్ కమిటీకి

వ్యవసాయ నిపుణుల కీలక సూచనలు

# మెట్రోకు కేంద్రం నిధులు ఇవ్వడంలేదు

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ : వాయిస్ టుడే : జంటనగరాల ప్రజలకు, క్యూర్ పరిధిలోని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. అంతర్జాతీయ నగరానికి అంతర్జాతీయ ప్రమాణాలతో రవాణా సౌకర్యాలు ఉండాలని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. వైఎస్ హయాంలో ఆనాటి కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రి జైపాల్ రెడ్డి గారు హైదరాబాద్ కు మెట్రో ప్రాజెక్టు తీసుకొచ్చారు . వైఎస్ మరణానంతరం రోశయ్య హయాంలో మొదటిదశ మెట్రో కోసం ఒప్పందాలు జరిగాయి.2017 నాటికి మెట్రో మొదటి దశ పూర్తి చేయాలని లక్ష్యంగా ప్రాజెక్టు మొదలైంది. తెలంగాణ వచ్చాక చారిత్రక కట్టడాల సాకుతో మెట్రో మొదటి దశను అడ్డుకున్నారు. కెసీఆర్ చర్యలతో మెట్రో మొదటి దశ మూడేళ్లు ఆలస్యమైందని అన్నారు. 15 వేల కోట్లతో పూర్తింకావాల్సిన ప్రాజెక్టు 22 వేల కోట్లకు చేరింది. ప్రాజెక్టు ఆలస్యం, కోవిడ్ ప్రభావంతో ఈ ఎల్ అండ్ టీ నష్టాల్లో కూరుకుపోయింది. పదేళ్లు మెట్రో విస్తరణపై గత ప్రభుత్వం ప్రయత్నించలేదు. వాళ్ల ఆస్తులు పెంచుకునేందుకు తప్ప ప్రజల కోసం ఆలోచించలేదు. హైదరాబాద్ మెట్రో 9 వ స్థానానికి పడిపోయిందని అన్నారు. అందుకే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెట్రో విస్తరణ జరగాలని నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వాన్ని ఫేజ్ 2 కోసం ప్రధానితో పాటు కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తిచేశాం. ఫేజ్ 1 నిర్మించిన ఎల్ అండ్ టీ తోనే ఫేజ్ 2 నిర్మించాల్సి ఉంటుందని కేంద్రం నిబంధన పెట్టింది. ఈ ప్రతిపాదనకు ఎఎల్ అండ్ టీ అంగీకరించలేదు. గత నష్టాలతోనే సతమతమవుతున్న తమకు ఫేజ్ 2 నిర్మించడం కష్టమని తేల్చి చెప్పింది. 30 వేల కోట్ల ఆస్తి సృష్టించినా ఏటా 400 కోట్లు నష్టం వస్తుందని చెప్పిందని అన్నారు. అందుకే ఫేజ్ 2 నిర్మాణంలో భాగస్వామ్యం కామని స్పష్టంగా చెప్పింది. భవిష్యత్ నిర్వహణకు కూడా ఒప్పుకోమని తిరస్కరించింది. దీనిపై కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించి అడిగాం. ఎల్ అండ్ టీ సంస్థ నుంచి మెట్రోను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం ఒక్కటే ఏకైక పరిష్కారం అని కేంద్రం చెప్పింది. 30 వేల కోట్ల ఎల్



అండ్ టీ మెట్రో ఆస్తిని 15 వేల కోట్లకే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసింది. 13,600 కోట్లు 8.25 శాతం వడ్డీకి బ్యాంకుల్లో ఎల్ అండ్ టీ మెట్రోపై రుణం తెచ్చుకుంది. ఆ లోన్ రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాం. ఐఆర్ఎఫ్సీ ద్వారా తక్కువ వడ్డీకి రాష్ట్ర ప్రభుత్వం రుణాలు తీసుకోవడానికి . 13,600 కోట్లు 4 శాతం వడ్డీకి జపాన్ సంస్థతో అప్పు తీసుకొచ్చాం. ఇది ఐఆర్ఎఫ్సీ నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ కావాల్సి ఉంది. 1400 కోట్లు మేం కట్టాల్సింది కట్టాం. లోన్ వచ్చినట్లే అని అనుకుంటే కిషన్ రెడ్డి అడ్డుకున్నారు . మే 20 న ఖట్టర్ ను, 21 న అశ్వినీ వైష్ణవ్ ను కలిసి ఇవ్వొద్దని చెప్పారు. అందుకే మేం కిషన్ రెడ్డి వెనక పడుతున్నాం. ఇవాళ నిధులు విడుదల కావాల్సి ఉంది.. ఆ బాధ్యత కిషన్ రెడ్డిదే. మీకు కష్టమనుకుంటే మీ 50 శాతం భాగస్వామ్యం అవసరం లేదు . మీరు ఎన్వోసీ ఇవ్వండి... మేమే పూర్తిగా భరించి మెట్రో విస్తరణ చేసుకుంటామని అన్నారు.

మీరు సికింద్రాబాద్ ఎంపీగా ఉన్నారు.. నలుగురు మీ ఎంపీలు ఉన్న ప్రాంతంలోనే మెట్రో విస్తరణ జరగాల్సి ఉంది. ఎందుకు కిషన్ రెడ్డి బాధ్యత తీసుకోరు? వరంగల్ ఎయిర్ పోర్టు స్పీడ్ అయ్యాక వెళ్లి రామ్మోహన్ నాయుడిని కలిశాడు.. ఆ పనులు స్లో అయ్యాయి. జపాన్ సంస్థ ఇప్పటికే నిధులను ఐఆర్ఎఫ్సిజ కి విడుదల చేసింది.. కానీ IRFC రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయడంలేదు. ఆ డబ్బులకు వడ్డీ ఎవరు కట్టాలి. కిషన్ రెడ్డి చెప్పాలి

(మిగతా 2వ పేజీలో)



## మెడలు వంచుతామన్నారు... ఇదేనా

### వైసీపీకి పవన్ స్ట్రెయిట్ క్వశ్చన్

న్యూఢిల్లీ, జూన్ 15 : వాయిస్ టుడే : రాజకీయాలు పక్కనపెట్టి దేశ బాధ్యత కల పౌరుడిగా ఆలోచించాలని, విభజన వాదాన్ని దూరం చేయాలని జనసేన అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. దక్షిణాది నేతలు ఢిల్లీ మెడలు వంచుతామని రాష్ట్రంలో ఉన్నప్పుడు బాగా మాట్లాడతారు, కానీ ఢిల్లీకి వెళ్లినప్పుడు వారు భయపడతారని పేర్కొన్నారు. అందుకు కారణాలు విశ్లేసిస్తూనే జాతీయవాదం, జాతీయ సమగ్రత, ప్రాంతీయతత్వం, సమకాలీన రాజకీయాలపై జనసేన శ్రేణులకు ఢిల్లీ వేదికగా ఆయన దిశానిర్దేశం చేశారు. ఢిల్లీలోని అశోక హోటల్‌లో సోమవారం నిర్వహించిన సేన ప్రస్థానం... దేశ సమగ్రత కోసం అనే జనసేన సమావేశంలో పాల్గొని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ నేతలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. 'తెలుగు సహా దక్షిణాది రాష్ట్రాలు మేం ఢిల్లీ మెడలు వంచుతాం. తడాఖా చూపిస్తాం. చొక్కా పట్టుకుని నేలకు దించుతాం అని పెద్ద పెద్ద మాటలు మాట్లాడతారు. కానీ ఢిల్లీకి రాగానే సీన్ మారిపోతుంది. వారి గొంతులోంచి మాటలు రావు. వాళ్లకు భయం అనుకుంట. ఢిల్లీ దేశ రాజధాని అనే విశిష్టతను చూసి మన నోటి నుంచి మాటలు రావు. ఇక్కడికి వచ్చి ఢిల్లీ గాథతను చూసినప్పుడు, ఎందరో త్యాగాలు వారికి గుర్తుకువస్తాయిడాక్టర్ బీఆర్ అంబేద్కర్ సహా పలువురు ప్రముఖులు దాదాపు 2 ఏళ్ల 11 నెలలకు పైగా శ్రమించి

(మిగతా 2వ పేజీలో)

## విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం



ఖైరతాబాద్ : వేసవి సెలవుల అనంతరం పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ ఽ మిల్క్ పథకాన్ని రాజ్ భవన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. విద్యార్థులకు పుస్తకాలు ఽ నోట్ బుక్స్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు దానం నాగేందర్ , యశస్వినీ రెడ్డి , కలెక్టర్ ప్రియాంక ఆలా ,

(మిగతా 2వ పేజీలో)

## జర్మన్ భాషా ప్రావీణ్యంతో అంతర్జాతీయ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి: మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి

హైదరాబాద్ : జర్మన్ భాష నేర్చుకోవడంలో క్రమశిక్షణ, నిరంతర సాధనే విజయానికి మార్గమని రాష్ట్ర మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. విదేశీ భాషల్లో ప్రావీణ్యం సాధించడం ద్వారా యువత అంతర్జాతీయ స్థాయిలో లభించే ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవచ్చని ఆయన అన్నారు. హైదరాబాద్లోని టామ్కామ్ (TOM-COM) కార్యాలయంలో జర్మన్ భాషా శిక్షణ పొందుతున్న విద్యార్థులు, అధ్యాపకులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్మనీలో ఉద్యోగ అవకాశాలను లక్ష్యంగా పెట్టుకున్న యువత కోసం టామ్కామ్ ఆధ్వర్యంలో జర్మన్ భాషా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నర్సింగ్, ఇంజినీరింగ్ తదితర రంగాల్లో జర్మనీలో మంచి వేతనాలతో కూడిన ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. కొత్త భాషను నేర్చుకుని జర్మనీ వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో ఉద్యోగాలు సాధించడం యువతకు గొప్ప అవకాశమని అన్నారు. ఇటీవల మందమర్రిలో ప్రారంభించిన జర్మన్ భాషా శిక్షణ తరగతులకు విశేష స్పందన లభించిందని తెలిపారు. మందమర్రి కేంద్రంలో ఇప్పటికే సుమారు 200 మంది యువత జర్మన్ భాషా కోర్సులో చేరినట్లు వెల్లడించారు. విద్యార్థుల హాజరును నిరంతరం పర్యవేక్షిస్తూ

(మిగతా 2వ పేజీలో)





## వీడని జ్ఞానేశ్వరి అదృశ్యం మిస్టరీ..

### ::: రంగంలోకి పవన్!

కాకినాడ, జూన్ 15, (వాయిస్టుడే) : కాకినాడ జిల్లా తుని మండలంలో చిన్నారి జ్ఞానేశ్వరి అదృశ్యం ఘటన స్థానికంగా తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. : చిన్నారి జ్ఞానేశ్వరి అదృశ్యం ఘటన మిస్టరీ ఇంకా వీడడం లేదు. ఆ చిన్నారి అదృశ్యమై ఎనిమిది రోజులు గడుస్తోంది. వందలాది మంది పోలీసులు జల్లెడ పడుతున్నారు. కానీ ఇంతవరకు ఆచూకీ లేదు. ఈ నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. ఈ ఘటనపై ఆరా తీసారు. కాకినాడ ఎస్పీతో ఫోన్లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. చిన్నారి జ్ఞానేశ్వరి ఆచూకీ కనుకునేందుకు మరిన్ని బృందాలను రంగంలోకి దించాలని

(మిగతా 2వ పేజీలో)

# 19 నుంచి రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు

## విపత్తుల నిర్వహణ యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలి: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్, జూన్ 15:ఽ రాష్ట్రంలో ఈ నెల 19వ తేదీ నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. సోమవారం వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి, ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే ప్రమాదాలను అంచనా వేసి నివారణ చర్యలు తీసుకోవడం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు రెవెన్యూ, విపత్తుల నిర్వహణ యంత్రాంగాన్ని పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలో వేగంగా విస్తరిస్తున్నాయని, రాబోయే మూడు నుంచి నాలుగు రోజుల్లో తెలంగాణ అంతటా వ్యాపించే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా జూన్ 19 నుంచి రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు ఊపందుకుని వారం రోజులపాటు కొనసాగవచ్చని వాతావరణ శాఖ అంచనా వేసినట్లు తెలిపారు. నైరుతి రుతుపవనాలు జూన్ 8న దక్షిణ తెలంగాణలోకి ప్రవేశించి జోగులాంబ గద్వాల జిల్లాను ఆవరించాయని, ప్రస్తుతం హైదరాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల మీదుగా ఉత్తర సరిహద్దు కొనసాగుతోందన్నారు. జూన్ 14 నాటికి దక్షిణ తెలంగాణలోని అన్ని జిల్లాలతో పాటు మధ్య తెలంగాణలోని చాలా జిల్లాలను రుతుపవనాలు తాకినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో జూన్ 1 నుంచి ఇప్పటివరకు 49.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని, సాధారణ వర్షపాతం 54.9 మిల్లీమీటర్లతో పోలిస్తే సుమారు 10 శాతం లోటు ఉందని తెలిపారు. వాతావరణ శాఖ జారీ చేసే హెచ్చరికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, విపత్తుల నిర్వహణ శాఖ సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేయాలని మంత్రి ఆదేశించారు. వర్షాల తీవ్రత అధికంగా ఉండే ప్రాంతాలను ముందుగానే గుర్తించి అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. వర్షాకాలం ముగిసే వరకు అన్ని జిల్లాల అధికారులు నిరంతర అప్రమత్తతతో పనిచేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.



వాయిస్ ఆఫ్ ప్రజలు
మంగళవారం, జూన్ 16, 2026

# మెడలు వంచుతామన్నారు... ఇదేనా



రాజ్యాంగాన్ని రూపొందించారు. విభజన సమయంలో 2 కోట్ల ప్రజలు నిర్వాసితులయ్యారు. 18 నుంచి 20 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. అందుకే ఢిల్లీకి వచ్చినప్పుడు ఇవన్నీ మనకు గుర్తుకువస్తాయి. సరిహద్దు దేశాలే మనసులోకి వస్తాయి. ప్రాంతీయతను విస్మరించని జాతీయవాదాన్ని అందరూ గుర్తించాలని, అందరికి తెలియాలన్నదే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం. దేశం ఈరోజు ఈ స్థితిలో ఉండటం వెనుక ఉన్న త్యాగాలు, పోరాటాలు గుర్తిస్తే జాతీయవాదం ప్రాధాన్యత తెలుస్తుంది. ఎంత బాధ్యతగా వ్యవహరించాలో తెలుసుకుని జనసేన పార్టీ స్ఫూర్తితో మీరు తిరిగి వెళ్లాలి. 2014 మార్చిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్‌లో జనసేన పార్టీని స్థాపించాం. పార్టీ ఏర్పాటై 12 ఏళ్లు పూర్తయింది. ఆ సమయంలో అధికారం గురించి ఆలోచించలేదు. దేశ సమగ్రతకు విఘాతం కల్పించే ఎలాంటి శక్తులనైనా ఎదిరించాలని, దేశం కోసం పాటుపడాలని మాత్రమే ఆలోచించాం. ఈ పుష్కర కాలంలో ఎన్నో పోరాటాలు చేశాం. ఆశలు కోల్పోయినా వెనక్కి తగ్గకుండా బలమైన సిద్ధాంతానికి కట్టుబడి 7 ప్రాథమిక సూత్రాలను వదలకుండా ముందుకు సాగాం. 21 ఎమ్మెల్యే, 3 ఎంపీ, 2 ఎమ్మెల్సీ స్థానాలను సాధించాం. లక్ష మంది సభ్యత్వంతో ప్రారంభమైన ఈ పార్టీ 20 లక్షల సభ్యత్వాలను చేరుకుంది. ఇటీవల మన భావాజాలానికి ఆకర్షితులై కర్ణాటక, కేరళ, తమిళనాడు, పాండిచ్చేరి నుంచి చేరికలు జరుగుతున్నాయి. పార్టీ బాగుకంటే దేశ సమగ్రతకు తొలి ప్రాధాన్యం ఇచ్చాం. బ్రిటీషు వాళ్లు స్వాతంత్ర్యం ఇచ్చినా.. దేశాన్ని మత ప్రాతిపదికన విడగొట్టి కల్లోలం రేకెత్తించారు. 536కు పైగా సంస్థానాలలో కొన్ని భారత్‌లో విలీనం అయినప్పటికీ, బరోడా, నిజాం సంస్థానం, జునాఘడ్, ట్రావెన్ కోర్ లాంటివి స్వతంత్రంగా ఉండాలనుకున్నాయి. సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు కృషిచేసి సంస్థానాలను భారత్‌లో విలీనం చేశారు. 2 సంవత్సరాల కిందట జరిగిన విషయాన్ని సైతం మనుషులు మరిచిపోతారు. దేశ సమగ్రత స్ఫూర్తిని ఒక్కరోజులో ముందుకు తీసుకెళ్లలేం. ప్రతి తరం ఈ తీరుగా ఆలోచించి ముందుకెళ్లాలి. కానీ తమ స్వల్ప రాజకీయ ప్రయోజనాల కోసం దేశ సమగ్రతను ప్రమాదంలోకి నెట్టేస్తున్నారు. 2014లో కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్‌ను విభజించిన తీరుపై ఆవేదన వ్యక్తం చేశాం, కానీ తెలంగాణ ఏర్పాటును ఎప్పుడూ వ్యతిరేకించలేదు. రాష్ట్రాన్ని విభజించిన తీరు అసంతృప్తి, అశాంతిని సృష్టించింది. నేటికి ఆస్తుల పంపకాలు, కొన్ని అంశాల్లో విభజన ఇంకా అసంపూర్తిగా ఉంది. తెలంగాణలో జనసేన సభకు అనుమతులు ఇవ్వలేదు. ప్రతి రాజకీయ పార్టీ తమ ప్రయోజనాల కోసం విభజించడానికి ఇలాంటి పనులు చేస్తాయని చెప్పడానికి ఇదొక ఉదాహరణ. బావిలో కప్పల్లా ఉంటే మనకు విషయాలు తెలియవు. విశాల ప్రపంచాన్ని చూడడానికి ఢిల్లీ రాజధాని పెద్ద వేదికను ఇచ్చింది. సుమతీ శతకంలో చెప్పినట్లు.. బలవంతమైన సర్పం సైతం చలి చీమల చేతికి చిక్కి చస్తుంది. చిన్న చిన్న ఆలోచనలు దేశ సమగ్రతను బలిచేయడానికి సిద్ధంగా ఉండాలి. అలాంటి భావజాలంలో చిక్కుకోకూడదని ఈ కార్యక్రమం ద్వారా చెబుతున్నాం. ఇలాంటి సందర్భాల్లో మనం ఎలా పోరాడాలి, బాధ్యత గల రాజకీయ పార్టీగా ఎలా నడుచుకోవాలో చాటి చెప్పడమే జనసేన ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమం ఉద్దేశం. ప్రజాస్వామ్య విలువలు, వికసిత్ భారత్, దేశ సమగ్రత, 12 ఏళ్ల నరేంద్ర మోదీ సర్కార్ పాలన, సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా ఏపీ ప్రభుత్వ పాలన, సరికొత్త తరం జెన్‌జీకి మార్గదర్శకత్వం లాంటివి మన సమావేశంలో ముఖ్య అజెండా అని' పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

### దేశంలో ఇలా చేసిన తొలి రాజకీయ పార్టీ జనసేన.. నాదెండ్ల మనోహర్

దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా జనసేన పార్టీ దేశ సమైక్యత కోసం కార్యక్రమాన్ని నిర్వహించడం గొప్ప విషయమని ఏపీ మంత్రి, జనసేన సీనియర్ నేత నాదెండ్ల మనోహర్ అన్నారు. పార్టీ నేతలు గర్వపడే విధంగా జనసేనను అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కొత్త ఆలోచనలతో ముందుకు నడిపిస్తున్నారని కొనియాడారు. 2014 నుంచి ఎన్నో కష్టాలను ఎదుర్కొని ప్రాంతీయ పార్టీగా భావించి అభివృద్ధి చేసుకుంటున్నా.. సేన ప్రస్థానం జాతీయ భావంతో ముందుకెళ్లాలని పవన్ కళ్యాణ్ చెబుతుంటారని పేర్కొన్నారు. జనసేన పార్టీలో మీరు ఛాంపియన్‌గా ఉండాలంటే ఏ విధంగా నడుచుకోవాలో పవన్ అందరికీ దిశా నిర్దేశం చేస్తూనే ఉన్నారని గుర్తుచేసుకున్నారు. రాజీ లేకుండా పోరాటం చేయడంలో జనసేన వర్క్ జాతీయ సర్వీసుగా భావించాలన్నారు. 24వ స్థానంలో ఉన్న పంచాయతీరాజ్ శాఖను నెంబర్ వన్‌గా చేసిన గొప్ప నేత పవన్ అని కొనియాడారు. దొరికిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, పార్టీ విధానాలను మరింత ముందుకు తీసుకెళ్లాలన్నారు. తన రెండున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో నేషన్ ఫస్ట్ అని ఓ రాజకీయ పార్టీ ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం ఇదే తొలిసారి అయినందుకు మనం గర్వపడాలి. స్వాతంత్ర్య సమరయోధులు ఏ విధంగా పోరాటం, త్యాగాలు చేశారో.. మన పార్టీ విధానాల్లో అలాంటివి కొనసాగాలని సూచించారు. ఏపీ, తెలంగాణ, కేరళ, కర్ణాటక, తమిళనాడు, పాండిచ్చేరి నుంచి జనసేన నేతలు ఇక్కడికి వచ్చారు. ఇక్కడ ఎలాంటి రాజకీయాలు చేయడం లేదు. జాతీయ సమగ్రత కోసం ఏం చేయాలి, ఎలాంటి విధానాలను ముందుకు తీసుకెళ్లాలో తెలియజేప్పడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

# వీడని జ్ఞానేశ్వరి అదృశ్యం మిస్టరీ..



ఆదేశించారు. గాలింపు చర్యల్లో పోలీస్, ఎస్డిఆర్ఎఫ్ బృందాలతో పాటు ఎన్డీఆర్ బృందాలను రంగంలోకి దించాలని ఆదేశించారు. దట్టమైన అడవుల్లో సైతం వెళ్ళగలిగే అటవీ శాఖ నైట్ వాచర్స్, బేస్ క్యాంపు వాచర్స్, నిపుణుల సహాయం తీసుకోవాలని సూచించారు. పరిసర అటవీ ప్రాంతాల్లో జల్లెడ పట్టాలని కూడా ఆదేశాలు జారీ చేశారు పవన్ కళ్యాణ్.కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, పోలీసులు పలుమార్లు గాలింపు చర్యలు చేపట్టినా చిన్నారి ఆచూకీ ఇప్పటివరకు లభించలేదు. చిన్నారి కనిపించకుండా పోయినప్పటి నుంచి ఆమె కోసం అన్ని దిశల్లో అన్వేషణ కొనసాగుతోంది. పాప సురక్షితంగా తిరిగి రావాలని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొనగా, చిన్నారి కోసం ప్రభుత్వం, అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.చిన్నారి జ్ఞానేశ్వరి మిస్సింగ్ కేసును అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్న అధికారులు గాలింపు చర్యలను మరింత ముమ్మరం చేశారు. ఈ క్రమంలో ప్రత్యేక నైపుణ్యం కలిగిన హనుమాన్ టీం రంగంలోకి దిగింది. నిన్న అర్ధరాత్రి నుంచే అటవీ ప్రాంతాల్లో సెర్చింగ్ ఆపరేషన్ ప్రారంభించిన బృందాలు అడవిలోని ప్రతి ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నాయి. చిన్నారి జాడ కోసం పోలీసులు, అటవీశాఖ సిబ్బంది, ప్రత్యేక బృందాలు సమన్వయంతో పనిచేస్తున్నాయి.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ రెండు థర్మల్ డ్రోన్లను రంగంలోకి దించారు. రాత్రి సమయంలో కూడా స్పష్టమైన సమాచారాన్ని సేకరించేందుకు ఈ డ్రోన్లు సహాయపడుతున్నాయి. డ్రోన్ కెమెరాల ద్వారా అడవిలోని పొదలు, లోయలు, చేరుకోవడం కష్టమైన ప్రాంతాలను పరిశీలిస్తున్నారు. అటవీశాఖ అధికారులు, హనుమాన్ టీం సభ్యులు కలిసి విస్తృత స్థాయిలో గాలింపు కొనసాగిస్తున్నారు. చిన్నారి ఎక్కడైనా చిక్కుకుని ఉండొచ్చనే అనుమానంతో ప్రతి ప్రాంతాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు.అటవీశాఖ అధికారుల ప్రాథమిక అంచనా ప్రకారం, ఆ ప్రాంతంలో మనుషులపై దాడి చేసే క్రూర జంతువులు ఉండే అవకాశం చాలా తక్కువగా ఉందని చెబుతున్నారు. దీంతో చిన్నారి క్షేమంగా ఉండే అవకాశాలపై ఆశాభావం వ్యక్తమవుతోంది. అయినప్పటికీ ఎలాంటి అవకాశాన్ని వదిలిపెట్టకుండా అధికారులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. చిన్నారి జ్ఞానేశ్వరి ఆచూకీ కోసం కొనసాగుతున్న ఈ సెర్చ్ ఆపరేషన్‌పై స్థానిక ప్రజలు, కుటుంబ సభ్యులు ఆశగా ఎదురుచూస్తున్నారు. త్వరలోనే పాప జాడ లభించాలని అందరూ ప్రార్థిస్తున్నారు.


### పోలీస్ శాఖ ఉక్కిరిబిక్కిరి..

చిన్నారి జ్ఞానేశ్వరి అదృశ్యం ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. 8 రోజులు దాటుతున్న ఆచూకీ దొరకకపోవడంతో పోలీస్ శాఖ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. దాదాపు 400 మంది పోలీస్ సిబ్బంది గాలింపు చర్యలు పాల్గొంటున్నారు. అత్యాధునిక డ్రోన్లను సైతం వినియోగిస్తున్నారు. చిన్నారితో పాటు కనిపించకుండా పోయిన కుక్క ప్రత్యక్షం కావడంతో.. దానికి జిపిఆర్ఎస్ కట్టి అడవుల్లో వదిలారు.. అయినా సరే ఎటువంటి ఫలితం లేకపోయింది. అయినా సరే ప్రయత్నాల్లో ఉంది పోలీస్ శాఖ. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పోలీసు ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు సమీక్షలు జరిపారు. కాకినాడ ఎస్పీకి నేరుగా ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే పోలీస్ శాఖ గత ఎనిమిది రోజులుగా చేపట్టిన దర్యాప్తును వివరించారు కాకినాడ జిల్లా ఎస్పీ. చిన్నారి ఇంటి పరిసరాల్లో 38 సీసీ కెమెరాల్లో ఫుటేజీని పరిశీలించామని ఎస్పీ వివరించారు. కాగా జ్ఞానేశ్వరి అదృశ్యం కేసులో అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈ కేసులో కీలకంగా మారిన పెంపుడు కుక్క ఊహించని రీతిలో చనిపోయింది. గత రెండు రోజులుగా విచిత్రంగా ప్రవర్తించిన ఆ కుక్క.. చివరకు శనివారం చనిపోయింది. చిన్నారితో పాటుగానే ఈ కుక్క కనిపించకుండా పోయింది. నాలుగు రోజుల కిందట తిరిగి వచ్చింది. చిన్నారి ఇంటి వద్దకు చూసి కంగారుతో అడవిలోకి పారిపోయింది. అతి కష్టం మీద ఆ కుక్కను బంధించారు. ఆ కుక్కకు జిపిఎస్ ట్రాకర్ అమర్చి చిన్నారి జాడ తెలుసుకునేందుకు పోలీసులు ప్రయత్నించారు. ఆ ప్రయత్నం విఫలం కాగా.. శనివారం కుక్క సైతం చనిపోవడంతో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

# ఎగుమతి రకాల వరి సాగుపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి

### 8 రకాల వంగడాలతో రైతులకు అధిక లాభాలు.. విదేశాల్లో తెలంగాణ బియ్యానికి భారీ డిమాండ్

### కేబినెట్ సబ్ కమిటీకి వ్యవసాయ నిపుణుల కీలక సూచనలు



హైదరాబాద్, జూన్ 15: దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో అధిక డిమాండ్ ఉన్న మేలురకం వరి వంగడాల సాగుపై రైతులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని వ్యవసాయ నిపుణులు, శాస్త్రవేత్తలు ప్రభుత్వానికి సూచించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన ప్రజాభవన్‌లో సోమవారం జరిగిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో ఈ సూచనలు చేశారు. సమావేశానికి మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, డి. శ్రీధర్ బాబు హాజరయ్యారు. రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తి, ధాన్యం కొనుగోలు, నిల్వ సదుపాయాలు, వానాకాలం సాగు అంశాలపై కేబినెట్ సబ్ కమిటీ సమగ్రంగా సమీక్షించింది. ఈ సందర్భంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు రైతులకు లాభదాయకంగా, ఎగుమతులకు అనుకూలంగా ఉన్న ఎనిమిది వరి వంగడాలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని సూచించారు. లిబీపీటీ-5204, తెలంగాణ సోనా (ఆర్ఎన్ఆర్-15048), కేఎన్ఎం-1638, జై శ్రీరామ్, హెచ్ఎంటీ, డబ్ల్యూజీఎల్-962, డబ్ల్యూజీఎల్-44, జేజీఎల్-1798లి రకాల సాగును విస్తరించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ప్రతిపాదించారు. ఈ వంగడాలకు దేశీయ మార్కెట్‌తో పాటు అమెరికా, ఆస్ట్రేలియా, యూరప్ దేశాల్లో కూడా అధిక డిమాండ్ ఉందని శాస్త్రవేత్తలు తెలిపారు. దీంతో ప్రభుత్వ కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) కంటే ఎక్కువ ధర లభించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ రకాల విత్తనాల కొరత కూడా మార్కెట్లో లేదని, రైతులు సులభంగా సాగు చేయవచ్చని వివరించారు. రైతుల ఆదాయాన్ని పెంచడంతో పాటు అంతర్జాతీయ మార్కెట్‌లో ధరల హెచ్చుతగ్గుల ప్రభావం నుంచి రక్షణ కల్పించడంలో ఈ వంగడాల సాగు కీలకమని నిపుణులు అభిప్రాయపడ్డారు. గ్రామ స్థాయిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రైతులను ప్రోత్సహించాలని సూచించారు. సమావేశంలో సివిల్ సప్లై అధికారులు మాట్లాడుతూ, రాష్ట్రంలో సాగవుతున్న అన్ని రకాల సన్నబియ్యానికి మార్కెట్లో సమానమైన ఆదరణ లభించడం లేదన్నారు. కొన్ని రకాల వరి మిల్లింగ్ సమయంలో ఎక్కువగా విరిగిపోతుండటంతో పాటు వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా లేకపోవడంతో మిల్లర్లు, వ్యాపారులు వాటిని కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపడం లేదని వివరించారు. వినియోగదారులు, మిల్లర్లు, వ్యాపారులకు అనుకూలంగా ఉండే, అంతర్జాతీయ ఎగుమతులకు అనువైన నిర్దిష్ట వరి రకాలను మాత్రమే ప్రోత్సహించాలని, డిమాండ్ లేని రకాల సాగును క్రమంగా తగ్గించాలని అధికారులు సూచించారు. దీంతో మిల్లర్లు నేరుగా రైతుల వద్దకే వెళ్లి మంచి ధరలకు ధాన్యం కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని అధికారులు కేబినెట్ సబ్ కమిటీకి వివరించారు. భవిష్యత్తులో రైతులకు నష్టాలు తలెత్తకుండా మార్కెట్ డిమాండ్ ఆధారిత పంటలను ప్రోత్సహించడం అవసరమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయ శాఖ ప్రధాన కార్యదర్శి సురేందర్ మోహన్, వ్యవసాయ శాఖ కమిషనర్ గోపీ, మార్క్‌ఫెడ్ ఎండీ రాహుల్ రాజ్, సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మెట్రోకు కేంద్రం నిధులు ఇవ్వడంలేదు

రిజర్వు బ్యాంకును ఒప్పించిన లెటర్ కూడా తీసుకెళ్లి ఇచ్చాం.. అయినా లోన్ ట్రాన్స్ఫర్ కాకుండా అడ్డుకున్నారు దీనిపై కిషన్ రెడ్డి బాధ్యత తీసుకుంటారా లేదా అని ప్రశ్నించారు. లేకపోతే ఎన్వోసీ ఇచ్చి మీ భాగస్వామ్యం వదులుకుంటారా? అలా చేస్తే మేమే మెట్రో ఫేజ్ 2 కట్టుకుంటాం. కేసీఆర్ రండ అని మాట్లాడితే ఆయన్ను కిషన్ రెడ్డి పల్లెత్తు మాట అనలేదు.. ఎదురు చెప్పలేదు. మేమేం అనకపోయినా మాపై సవాళ్లు విసురుతున్నారు. 122 కి.మీ మెట్రో రెండోదశకు కేంద్రం భాగస్వామ్యం తీసుకుంటుందా లేదా? మెట్రో ఫేజ్ 2 కు ఎన్వోసీ ఇస్తారా లేదా? కిషన్ రెడ్డి చెప్పాలి . ఇవాళ ట్రాన్స్ఫర్ కావాల్సిన లోన్ ట్రాన్స్ఫర్ చేయించండి. కిషన్ రెడ్డి పై మాకు గౌరవం ఉంది... కానీ ఆయనపై అసహనం ఉంది. కిషన్ రెడ్డి వెనక కేటీఆర్ ఉన్నారు... కేటీఆర్ కుట్రలు కిషన్ రెడ్డి సహకరిస్తున్నారు. అహ్మదాబాద్, ఉత్తర ప్రదేశ్, వైజాగ్ కు కూడా మెట్రోను మంజూరు చేశారు.. కానీ తెలంగాణకు ఇవ్వడంలేదు. . వివక్ష ఏ స్థాయిలో ఉందో మీరే అర్థం చేసుకోండి. రాజకీయాల కోసం నేను మాట్లాడటంలేదు. మెట్రో మొదటి దశను స్వాధీనం చేసుకొని, మెట్రో ఫేజ్ 2 ను పూర్తి చేసుకోవడమే మా లక్ష్యమని స్పష్టం చేసారు.

## విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం

డీఈవో యాదయ్య , మన్నా ట్రస్ట్ సీఈవో లీనా జోసెఫ్, ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే 29 లక్షల మంది విద్యార్థిని విద్యార్థులకు అల్పాహారం ఉ పాలు పథకాన్ని ప్రారంభిస్తుంది.. విద్యార్థులకు దీని ద్వారా పౌష్టిక ఆహారం అందిస్తుంది. ప్రభుత్వ విద్యను ప్రోత్సహించడానికి విద్యార్థుల సంఖ్య పెంచడానికి ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా బడి బాట కార్యక్రమం ద్వారా డ్రాప్ ఔట్ విద్యార్థులను బడి లోకి తీసుకురావడం ఇతర పాఠశాలల్లోకి వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలో చదివేలా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తుందని అన్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రభుత్వం దాదాపు 800 కోట్లు ఖర్చు చేస్తుంది.. పిల్లలందరూ మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉండాలని పౌష్టిక ఆహారం అందిస్తున్నాం. ఈరోజు నుండి ప్రీ ప్రైమరీ పాఠశాలలు ప్రారంభిస్తున్నాం.. వారు స్కూల్ లోనే తినేలా బ్రేక్ ఫాస్ట్ ఏర్పాటు చేస్తున్నాం. ఉదయం లేవగానే రెడీ అయి స్కూల్ కి రావాలే ఇక్కడే బ్రేక్ ఫాస్ట్ లంచ్ చేయాలి. మీ తల్లిదండ్రులు కష్టపడుతున్న దాని కంటే రెట్టింపు చదువుకొని కష్టపడి మంచి పేరు తీసుకురావాలి. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి. ప్రభుత్వ పాఠశాలలు ,ప్రభుత్వ హాస్పిటల్ లు వద్దు ,ప్రభుత్వ ఉద్యోగం కావాలని విధంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహిస్తున్నాం.. అందరూ కష్టపడి చదువుకోవాలి. ఈ అల్పాహారం పథకం ప్రీ-ప్రైమరీ (ప్రా) నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు వర్తిస్తుంది. అల్పాహారం పథకం ద్వారా విద్యార్థుల్లో ఆకలిని నివారించడం ,పోషకాహార లోపాన్ని తగ్గించడం , ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు తోడ్పడటం,పాఠశాల హాజరును పెంచడం,డ్రాప్‌అవుట్లను తగ్గించడం ,విద్యార్థుల ఏకాగ్రత, విద్యా ప్రతిభను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు.

### జర్మన్ భాషా ప్రావీణ్యంతో అంతర్జాతీయ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి: మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి

శిక్షణ నాణ్యతను మరింత మెరుగుపరుస్తున్నామని చెప్పారు. విదేశీ ఉద్యోగాలను పొందడంలో భాషా ప్రావీణ్యమే ప్రధాన అడ్డంకిగా మారుతోందని, దానిని అధిగమించేందుకు విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు ఒక్క తరగతిని కూడా మిస్ కాకుండా క్రమం తప్పకుండా హాజరై భాషపై పూర్తి పట్టు సాధించాలని సూచించారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో శిక్షణ పొందితే ఉన్నత స్థాయి భాషా నైపుణ్యాలను సులభంగా సాధించగలరని పేర్కొన్నారు. ఏ భాషనైనా నేర్చుకోవాలంటే నిరంతర అభ్యాసమే విజయానికి మూలమని మంత్రి స్పష్టం చేశారు. ఇటువంటి భాషా శిక్షణ కార్యక్రమాలు యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో విజయవంతమైన కెరీర్ నిర్మాణానికి దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బంజారాహిల్స్ టూ పీవీఎక్స్ ప్రెస్ హైవే

హైదరాబాద్ జూన్ 15, ( వాయిస్‌టుడే ) : హైదరాబాద్ నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న వాహనాల రద్దీకి అనుగుణంగా కీలక కారిడార్లను అభివృద్ధి చేసేందుకు హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ సరికొత్త మౌలిక వసతుల ప్రాజెక్టును తలపెట్టింది. ప్రధాన నగరం నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి ప్రయాణం సాఫీగా సాగేలా సరికొత్త ఫ్లైఓవర్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. బంజారాహిల్స్ రోడ్డు నంబరు 1లోని జీవీకే వన్ మాల్ వద్ద ప్రారంభమై.. మాసబ్ట్యాంక్ మీదుగా ప్రస్తుతం ఉన్న పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వేకు అనుసంధానం చేసేలా సుమారు 4 కిలోమీటర్ల పొడవైన పైవంతెనను నిర్మించనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు సంబంధించి హెచ్ఎండీఏ ఇప్పటికే క్షేత్రస్థాయి సర్వే పనులను ప్రారంభించింది. రానున్న రెండేళ్ల కాలంలోనే ఈ కారిడార్‌ను అందుబాటులోకి తెచ్చేందుకు అధికారులు ముమ్మర కసరత్తు చేస్తున్నారు.ప్రస్తుతం నగరం నుంచి ఎయిర్‌పోర్టుకు వేగంగా చేరుకోవడానికి పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే అందుబాటులో ఉన్నప్పటికీ ప్రధాన నగరం నుంచి ఆ ఎక్స్‌ప్రెస్‌వేను చేరుకోవడమే ప్రయాణికులకు పెద్ద నరకంగా మారింది. ముఖ్యంగా రద్దీ వేళల్లో బంజారాహిల్స్ రోడ్డు నంబరు 1, జీవీకే మాల్, తాజ్‌కృష్ణ, కేర్ ఆసుపత్రి, మాసబ్ట్యాంకు జంక్షన్లను దాటడానికి వాహనదారులకు చుక్కలు కనిపిస్తున్నాయి. కొన్నిసార్లు ఈ కొద్దిపాటి దూరం దాటడానికే గంటల కొద్దీ సమయం పడుతుండటంతో విమాన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో కొత్త ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే బంజారాహిల్స్, మాసబ్ట్యాంక్ వైపు ఇరువైపులా ట్రాఫిక్ సమస్యకు పెద్ద ఊరట లభించనుంది. బేగంపేట, సోమాజిగూడ నుంచి వచ్చే వాహనదారులు పంజాగుట్ట ఫ్లైఓవర్ ద్వారా నేరుగా ఈ కొత్త జీవీకే ఫ్లైఓవర్ ఎక్కి ఎక్కడా ఆగాల్సిన అవసరం లేకుండా ఆరాంఘర్ జంక్షన్‌కు, అక్కడి నుంచి నేరుగా ఎయిర్‌పోర్టుకు చేరుకోవచ్చు.ఈ ఫ్లైఓవర్ నిర్మాణంలో భాగంగా ప్రయాణికుల సౌకర్యార్థం వ్యూహాత్మక ర్యాంపులను డిజైన్ చేస్తున్నారు. బంజారాహిల్స్ రోడ్డు నెంబరు 12 ప్రాంతంలో ఒక డౌన్ ర్యాంపును నిర్మించనున్నారు. ఇది ఎయిర్‌పోర్టు వైపు నుంచి వచ్చే వాహనాలు రోడ్డు నంబరు 10, 12 వైపు వెళ్లేందుకు ఉపయోగపడుతుంది. అలాగే ఖైరతాబాద్, సోమాజిగూడ నుంచి చింతల్‌బస్తీ మీదుగా రోడ్డునంబర్ 12 వైపు వెళ్లే వాహనాల కోసం చింతల్‌బస్తీ జంక్షన్ వద్ద ప్రధాన ఫ్లైఓవర్ కింద నుంచి మరో చిన్న పైవంతెన నిర్మించాలని అధికారులు యోచిస్తున్నారు. ఇక లక్డీకపూల్, మాసబ్ట్యాంక్ జంక్షన్ వైపు నుంచి వచ్చే వాహనాలు కొత్తగా నిర్మించే ఫ్లైఓవర్ పైకి సాఫీగా వెళ్లేందుకు వీలుగా ఎన్ఎండీసీ భవనం ముందు ఒక అప్ ర్యాంపును ఏర్పాటు చేయనున్నారు.ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక త్వరలోనే సిద్ధం కానుందని హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ రవీందర్ తెలిపారు. డీపీఆర్ రూపకల్పన పూర్తయిన తర్వాత ప్రాజెక్టుకు అయ్యే మొత్తం వ్యయం, భూసేకరణ అవసరాలు, ఇతర సాంకేతిక అంశాలపై పూర్తి స్పష్టత వస్తుందని ఆయన పేర్కొన్నారు. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ కష్టాలను శాశ్వతంగా దూరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ పైవంతెన నిర్మాణానికి కృతనిశ్చయంతో ఉందని, నిధుల కొరత లేకుండా వేగంగా పనులు పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ఈ ఫ్లైఓవర్ పూర్తయితే ఎయిర్‌పోర్ట్ ప్రయాణికులతో పాటు పశ్చిమ హైదరాబాద్ ప్రజలకు సైతం ఎంతో వెసులుబాటు లభిస్తుంది.

# బిజెపి నాయకులతో కలిసి బౌరంపేటలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన దుండిగల్ సర్కిల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి




కుత్బుల్లాపూర్ జూన్ 15(వాయిస్ టుడే ): భారతీయ జనతా పార్టీ దుండిగల్ సర్కిల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి 295 బౌరంపేట డివిజన్ నేటి నుండి పాఠశాలలు ప్రారంభమవుతున్న సందర్భంగా బిజెపి నాయకులతో కలిసి బౌరంపేటలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన దుండిగల్ సర్కిల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ 12 వ తేదిన ప్రారంభం కావాల్సిన పాఠశాలలు వాతావరణం రీత్యా 15 వ తేది న ప్రారంభించడం జరిగింది. గత రెండు మూడు రోజులుగా టీచర్లతో మాట్లాడుతూ వసతులు సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రారంభరోజు ప్రాథమిక సందర్శించి పరిశీలించ జరిగింది. పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి కానీ ఇంకా దుస్తులు రాలేవు, కొంత అధ్యాపకుల కొరత కూడా ఉన్నది. ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి వరకు 300 మంది విద్యార్థులకు తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం కు కలిపి ఐదుగురు మాత్రమే టీచర్లు ఉన్నారు కనీసం మరో ఇద్దరు ఆ పై అధ్యాపకులు అవసరం ఉన్నది ఇంకా విద్యార్థులు పెరిగే అవకాశం ఉంది కావున ప్రభుత్వం, ఎంఈఓ డీఈఓ అధికారులు దీనిపై చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి, మొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో ఉచిత అల్పాహారం పెట్టిస్తున్నామని హామీ ఇవ్వగానే ఇన్ని రోజులుగా అక్షయపాత్ర ఆధ్వర్యంలో పాఠశాలలకు అంగన్వాడీలకు ఉచిత అల్పాహారం అందిస్తుండేది ముఖ్యమంత్రి ప్రకటనతో రావాల్సిన అల్పాహారం రాలేదు కావున వెంటనే ప్రభుత్వం యొక్క అల్పాహార భోజన విషయంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలి కోరుతున్నాను. మరియు బౌరంపేట డివిజన్ గ్రామ పరిధిలోని గండిమైసమ్మ, సారెగూడెం, బౌరంపేట ఇందిరమ్మ, ఆర్‌జికె ఇతర కాలనీలు, మల్లంపేట్, తదితర గ్రామాలు కలవు ఈ పరిధిలో అనేకమంది జీవనోపాధి కోసం ఎక్కడి నుండో పొట్ట చేత పట్టుకుని వచ్చిన పేద మధ్యతరగతి కుటుంబాలు జీవిస్తు న్నాయి వీరందరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదివించే అవకాశం ఉన్నది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు తేడాగా ఉన్నందున ఇంకా పిల్లల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నది.

తల్లిదండ్రులకు కూడా ముఖ్య సూచన తెలియజేస్తూ మీరు కష్టపడి నేడు పేద మధ్య తరగతి కుటుంబాలు ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రైవేట్ పాఠశాలల్లో చదివించాలని ఉద్దేశంతో అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ అప్పులు చేస్తూ ఇబ్బందులు పడుతూ చితికి పోతున్నారు కావున అలాంటి ఆలోచన చేయకుండా పేద మధ్యతరగతి ప్రజలందరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదివించండి అక్కడ ఉన్నత స్థాయి మంచి విద్య నైపుణ్యం గల అధ్యాపకులు ఉన్నారు పేద మధ్య తరగతి ప్రజలందరూ ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించండి.

ఆరు నుండి పదవ తరగతి వరకు బౌరంపేట్ ( పి ఎం ఎస్ ఆర్ ఐ ) ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైసింగ్ ఇండియా ద్వారా ప్రభుత్వ పాఠశాల తో సమానంగా అనేక సౌకర్యాలు అందిస్తున్న కేంద్ర ప్రభుత్వం, కావున ఎక్కడ పోటీ లో ప్రైవేట్ పాఠశాలలకు పోకుండా ప్రభుత్వ పాఠశాలలోనే చదివించండని పేద మధ్యతరగతి తల్లిదండ్రులకు సూచించారు ప్రాథమిక ఉన్నత పాఠశాలలకు ఇప్పటికే బీజేపీ నాయకులము ఎన్నో సహాయ సహకారాలు అందించాము పేదల కోసం ఇంకా మా నుండి ఏదైనా సహాయ సహకారాలకు అందుబాటులో ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు దమ్మగారి ప్రభాకర్ రెడ్డి, తలారి బాలకృష్ణ ప్రాథమిక పాఠశాల చైర్మన్ ఆర్.వి మహేశ్వరి, ప్రధానోపా ధ్యాయురాలు ప్రభావతి ఉపాధ్యాయులు మోడీ శ్రీధర్, శిల్ప, శ్రావణి, క్రాంతి, జైఈశ్వర్ పాల్గొన్నారు.




## ప్రజావాణిలో జీడిమెట్ల 132 డివిజన్ సమస్యలపై వినతి పత్రం అందజేత

కుత్బుల్లాపూర్ జూన్ 15(వాయిస్ టుడే ): ప్రజావాణి కార్యక్రమంలో జీడిమెట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శంకర్ సింగ్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి జీడిమెట్ల 132 డివిజన్‌లో ఉన్న పలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని ప్రధాన రహదారులపై ఉన్న గుంతలను పూడ్చి ప్యాచ్‌వర్క్ పనులు చేపట్టాలని, రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని, కాలనీలలో పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిశుభ్ర వాతావరణాన్ని కల్పించాలని కోరారు. అలాగే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నివారణ కోసం కాలనీలలో క్రమం తప్పకుండా ఫాగింగ్ నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. కాలనీలలో అవసరమైన ప్రాంతాలను గుర్తించి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, వర్షాకాల అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు గోదావరి హోమ్స్ వార్డ్ కార్యాలయంలో జిహెచ్ఎంసి సిబ్బందిని అందుబాటులో ఉంచాలని కోరారు. అదేవిధంగా సుచిత్ర వెంకటేశ్వర ఎన్‌క్లేవ్ గన్ పార్క్‌లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని, మహానగర్ కాలనీలోని పార్కులో కూడా ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసి యువత, మహిళలు, వృద్ధులకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎల్లగౌడ్, మహానగర్ కాలనీ అధ్యక్షులు కుమార్, రాంచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జోధ్‌పూర్‌లో తెలంగాణ మహిళల సత్తా

### ఫెడరేషన్ కప్--2026 విజేతలుగా తెలంగాణ సీనియర్ మహిళల జట్టు

కుత్బుల్లాపూర్ జోన్ 15(వాయిస్ టుడే): రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో నిర్వహించిన ఫెడరేషన్ కప్--2026 రోలర్ స్కేటింగ్ పోటీలలో తెలంగాణ సీనియర్ మహిళల జట్టు అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలిచి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచింది. క్రీడాకారిణుల ప్రతిభ, క్రమశిక్షణ, జట్టు సమన్వయంతో ఈ ఘన విజయం సాధ్యమైందని క్రీడా వర్గాలు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా జట్టులోని క్రీడాకారిణులు టంగుటూరి నందిత (కెప్టెన్), గదిరాజు అభిజ్ఞ గొల్లి, కళా వర్షిత, టంగుటూరి మోక్ష, శ్రీకృతి, ఆదిత్రి, దివిపల్ల ప్రథిక, తన్వీ ఠాకూర్లను అభినందించారు. జట్టు విజయానికి మార్గనిర్దేశం చేసిన కోచ్ లు శ్రీను , సత్యం లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. వారి శిక్షణ, కృషి, అంకితభావమే ఈ విజయానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. అలాగే రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్తో పాటు అన్ని అధికారుల సహకారం, ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ నిర్వహణ కమిటీ చైర్మన్ టంగుటూరి నాగరాజు మాట్లాడుతూ, "ఒక ఆట -- ఒక స్ఫూర్తి -- ఒక లక్ష్యం" అనే నినాదంతో క్రీడాకారులు ముందుకు సాగుతూ రాష్ట్రానికి మరిన్ని విజయాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. "కలిసి స్కేట్ చేద్దాం... కలిసి విజయాలు సాధిద్దాం" అనే సందేశంతో తెలంగాణ జట్టు సాధించిన ఈ ఘన విజయం రాష్ట్ర క్రీడా చరిత్రలో మరో మైలురాయిగా నిలిచింది.

## గుంతలు పడిన రోడ్లను మరమ్మత్తు చేయాలి డిసికి వినతిపత్రం



నాగారం, జూన్ 15:-(వాయిస్ టుడే): గ్రామాలకు వెళ్ళే వివిధ రహదారులు అధ్వాన్నంగా తయారు అయ్యాయని, తక్షణమే మరమ్మత్తులు చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిచెలిమి కృష్ణ, బీజేపీ కిసాన్ మోర్చా మేడ్చల్ రూరల్ ఆధ్వర్యంలో సోమవారం ఘట్కేసర్ సర్కిల్ ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. బోగారం నుండి రాంపల్లి వరకు గుంతలమయమైన రోడ్డు కారణంగా ప్రజలు, విద్యార్థులు, రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## కీసరలో ఎస్సీ శ్మశానంలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

### ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం



నాగారం, జూన్ 15:-(వాయిస్ టుడే): కీసర డివిజన్1 కీసర గ్రామం ఎస్సీ శ్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కొరకు సోమవారం మరోసారి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం ఇచ్చిన కీసర గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యుడు తుడుం శ్రీనివాస్ శ్రీనివాస్. ఈ క్రింద డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. కీసర ఎస్సీ శ్మశాన వాటికలోని స్నానాల గదులు అసంపూర్తిగా ఉన్నాయి, మహిళలతో పాటు ఇతరులు సురక్షితంగా ఉపయోగించుకునే పరిస్థితులు లేవు, ఫలితంగా వారు బహిరంగంగా స్నానం చేయవలసి వచ్చి ప్రజారోగ్యం, గౌరవం విషయంలో సమస్యలు ఎదుర్కొంటున్నారు. శ్మశాన వాటిక పరిధిలో పర్యావరణ పచ్చదనాన్ని పెంపొందించేందుకు మొక్కలు నాటడం, వాటి సంరక్షణకు అవసరమైన వ్యవస్థను ఏర్పాటు చేయడం కావాలి. శ్మశాన వాటిక దగ్గర ఒక వేయిటింగ్ రూమ్ / షెడ్, తాత్కాలిక విధులు నిర్వహించే సేవా సౌకర్యాలు మరియు పరిశుభ్రత కోసం అవసరమైన బేసిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (నీటి సరఫరా, డ్రైనేజ్, శానిటేషన్) ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నాం. కరెంట్ వ్యవస్థ లేక హైమాస్ట్ లైట్లు లేక అనేక అవస్థలు పడుతున్నారు. వెంటనే హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని. ఈ విషయాన్ని గత మూడు నెలలుగా సంబంధిత అధికారులకు తెలియజేశాము. కానీ ఇంతవరకు తగిన చర్యలు తీసుకోలేదు కావున దయచేసి గౌరవప్రదంగా అంత్యక్రియల ఎస్సీ స్మశాన వాటికల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని, అలాగే అక్కడ ఉన్న ప్రస్తుత స్మశాన వాటికలో ఉన్న ప్రస్తుత ఫోటోలు గతంలో ఇచ్చిన అర్జీలు ఇవ్వడం జరిగింది వెంటనే కీసర ఎస్సి స్మశాన వాటిక ను పర్యవేక్షించి వెంటనే పైన తెలిపిన సమస్యలను పరిష్కరించాలని తెలియజేయడం జరిగింది.

## నాగారం డివిజన్ సమస్యలు పరిష్కరించాలని మంత్రి దుద్దిళ్ళకు విజ్ఞప్తి

నాగారం, జూన్ 15:-(వాయిస్ టుడే): సచివాలయంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుని మాజీ మేయర్ తోటకూర అజేయ్ యాదవ్ తో కలిసి కౌకుట్ల జీవన్ రెడ్డిలు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాగారం డివిజన్‌కు సంబంధించిన వివిధ అభివృద్ధి అంశాలు, ప్రజా సమస్యలపై చర్చించి, డివిజన్ సంక్షేమం మరియు అభివృద్ధి కోసం అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు.





## మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సాయం

### కుటుంబ సభ్యులకు అందజేసిన బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి

నాచారం (వాయిస్ టుడే): ఇటీవల మృతి చెందిన విశ్వబ్రాహ్మణులు విశ్వకర్మలైన అల్లోజు మహేష్, బత్తు సంపత్ కుటుంబాలను బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి పరామర్శించి ఆర్థిక సాయాన్ని అందజేశారు. జనగాం లోని విశ్వబ్రాహ్మణ సంఘం కార్యాలయం ఆవరణలో జిల్లా అధ్యక్షులు నరసింహ చారి, సాంబయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లబోజు నరసింహ చారి తో కలిసి గణేష్ చారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి ఎంతో సేవ చేస్తున్న విశ్వబ్రాహ్మణులు ఆకస్మిక మృతి చెందడం ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. వీరి కుటుంబాలను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విశ్వబ్రాహ్మణ సంఘాలు ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం వచ్చే విధంగా కృషి చేయాలని అలానే సంఘాలు కూడా తోడ్పాటును అందించాలని కోరారు. ఆర్థిక సాయం అందజేయడం లో విశ్వబ్రాహ్మణ సంఘం ముందుకు రావడం ఎంతో సంతోషదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనంత బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.



## ప్రగతి నగర్ డివిజన్ (276)లో మంచినీటి సమస్యపై కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత రెడ్డి కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

కుత్బుల్లాపూర్ జూన్ 15(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రగతి నగర్ డివిజన్ (276)లో ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న మంచినీటి సమస్యతో పాటు, నిత్యం వాటర్ ట్యాంకర్లు తిరగడం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి వాటర్ వర్క్స్ అధికారులతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా కొలన్ హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రగతి నగర్ ప్రజలు చాలా కాలంగా ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి కృషి చేస్తుందని తెలిపారు. ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటూ పోరాటం కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్, ఆలేటి శ్రీనివాస్ రావు,మురళీకృష్ణ, నారాయణ రెడ్డి, సురేంద్ర కుమార్ యాదవ్, ప్రశాంత్ రెడ్డి, ఆది రెడ్డి, మహేష్, మధుసూదన్ రెడ్డి, రఫత్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే, ఈ సమస్యపై మరింత సమగ్రంగా చర్చించి శాశ్వత పరిష్కారం సాధించే దిశగా చర్యలు చేపట్టాలని కోరుతూ, రేపు హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి మేనేజింగ్ డైరెక్టర్ (ఎండ్ ) అపాయింట్‌మెంట్ ఖరారైనట్లు కొలన్ హనుమంత్ రెడ్డి తెలిపారు. ప్రగతి నగర్ ప్రజలకు నాణ్యమైన తాగునీటి సరఫరా అందేలా సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకునేలా విజ్ఞప్తి చేయనున్నట్లు పేర్కొన్నారు.



## త్రాగునీటి సమస్యను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలి

### అధికారులను ఆదేశించిన బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

కుత్బుల్లాపూర్ జూన్ 15(వాయిస్ టుడే ): 131 – కుత్బుల్లాపూర్ డివిజన్ రామకృష్ణ నగర్, బాల్ రెడ్డి నగర్ లలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అధికారులతో పర్యటించి మౌలిక వసతుల కల్పనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా... త్రాగునీటిలో మురుగునీరు కలవడంతో త్రాగడానికి నీరు లేక తీవ్ర అవస్థలు పడుతున్నామని అన్నారు. కాలనీలో లో ప్రెజర్‌తో నీటిని సరఫరా చేయడం మూలంగా త్రాగడానికి నీళ్లు సరిపోక నానా అవస్థలు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి రామకృష్ణ నగర్ కాలనీవాసులు తీసుకువచ్చారు. అదేవిధంగా బాల్‌రెడ్డినగర్‌లో లో ప్రెజర్‌తో త్రాగునీటి సరఫరా అవడంవల్ల తాగడానికి నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, కాలనీలో పెండింగ్ లో సిసి రోడ్డు పనులను చేపట్టడంతో పాటు కాలనీ పార్క్ వద్ద విద్యుత్ వైర్ల సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు ఎమ్మెల్యే కోరారు. అనంతరం బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ.... వేసవికాలంలో త్రాగడానికి నీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, లో ప్రెజర్ తో నీటిని సరఫరా చేయడం వల్ల కాలనీలోని చివరి ఇంటి వరకు నీరు అందడం లేదని, తాగునీటి సరఫరాను మెరుగుపరిచేలా చర్యలు చేపట్టి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ ఈఈ భద్రు, వాటర్ వర్క్స్ డీజీఎం ప్రసాద్ రావు, ఇంజనీరింగ్ ఏఈ గోపాలకృష్ణ, ఎలక్ట్రికల్ రవీందర్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ భాస్కర్, మాజీ కౌన్సిలర్లు కిషన్ రావు, సూర్య ప్రభ, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి, నార్ల కంటి బాలయ్య, ఎండి.నజీరుద్దీన్, రమణారెడ్డి, ఆంజనేయులు, వెంకటేష్, దిలీప్ గౌడ్, కొత్త నరసింహారెడ్డి, రామకృష్ణ నగర్ కాలనీవాసులు కనకయ్య, శ్యామ్, రమేష్, ప్రసాద్, సాగర్ రాములు, సాయిలు, బాల్ రెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు దుర్గా రెడ్డి, సభ్యులు లింగారెడ్డి, లక్ష్మయ్య, ప్రసాద్, వెంకటయ్య, సుధాకర్ రెడ్డి, భాను, కృష్ణ, బి. కృష్ణమూర్తి చారి, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

# కేపీహెచ్‌బీ కాలనీలో ఘనంగా మందలపు సాయిబాబు చౌదరి 51వ జన్మదిన వేడుకలు

కూకట్‌పల్లి, జూన్ 15(వాయిస్ టుడే) : కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ కాలనీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజామనిషి, సామాజిక సేవకులు మందలపు సాయిబాబు చౌదరి 51వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఆయన అభిమానులు, అనుచరులు, మిత్రులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సాయిబాబు చౌదరి కార్యాలయంలో కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. పుష్పగుచ్ఛాలు, గజమాలలతో ఆయనను ఘనంగా సన్మానించారు. బాణాసంచా కాల్చి, నినాదాలతో జన్మదిన వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, మందలపు సాయిబాబు చౌదరి గత 25 సంవత్సరాలుగా ప్రజల మధ్య ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. కరోనా మహమ్మారి సమయంలో నిత్యావసర సరుకుల పంపిణీ, వరదలు మరియు ఇతర ప్రకృతి విపత్తుల సమయంలో సహాయక చర్యలు, పేదలకు వైద్య సహాయం అందించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ఆయన చేసిన కృషిని గుర్తు చేశారు.



కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ సాయిబాబు చౌదరికి బొకే అందజేసి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, "మందలపు సాయిబాబు చౌదరి ప్రజల కోసం నిరంతరం సేవ చేస్తున్న నాయకుడు. రాబోయే రోజుల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, ఇంకా ఎక్కువ సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు మరింత చేరువ కావాలని కోరుకుంటున్నాను. సమాజానికి ఆయన చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమైనవి" అని పేర్కొన్నారు. అలాగే ఆయురారోగ్యాలతో నిండి ప్రజాసేవలో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం అభిమానులు, మిత్రులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు సాయిబాబు చౌదరికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు. జన్మదిన వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ముగిశాయి.




## ఘనంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మనుమరాలు సహశ్రిక పుట్టినరోజు వేడుకలు

హైదరాబాద్, జూన్ 15 (వాయిస్ టుడే) బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర మనుమరాలు సహశ్రిక పుట్టినరోజు వేడుకలు సోమవారం రాత్రి హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. మాదాపూర్‌లోని ది బౌగెన్ విల్లా వేదికగా జరిగిన ఈ వేడుకల్లో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రవిచంద్ర--విజయలక్ష్మి దంపతుల కుమారుడు నిఖిల్ చంద్ర, కోడలు అనీల ఆదర్శ దంపతుల పెద్ద కుమార్తె సహశ్రిక జన్మదినాన్ని ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. కుటుంబ సభ్యుల సమక్షంలో సహశ్రిక కేక్ కట్ చేయగా, చిన్నారుల కేరింతలు, చప్పట్లతో వేడుకలు సందడిగా సాగాయి. తాత, నాయనమ్మ రవిచంద్ర--విజయలక్ష్మి, తల్లిదండ్రులు నిఖిల్ చంద్ర--అనీల, మేనత్త డాక్టర్ గంగుల గంగాభవాని, అమ్మమ్మలు రేవతి పద్మ, శీలం లక్ష్మీ, పిన్ని--బాబాయ్ డాక్టర్ గాయత్రి--రాము, మేనమామ--అత్తయ్య వరుణ్--సాగరిక, బాబాయ్ వద్దిరాజు శివప్రీతమ్ తదితరులు సహశ్రికకు కేక్ తినిపించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి రవిచంద్ర సన్నిహితులు శ్రీనివాస్ రెడ్డి, జెన్నాయికోడే జగన్మోహన్ తదితరులు హాజరై చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే సహశ్రిక మేనబావలు గంగుల సనవ్, గంగుల సౌరవ్‌తో పాటు పలువురు చిన్నారులు వేడుకల్లో పాల్గొని "హ్యాపీ బర్త్‌డే సహశ్రిక" అంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆనందోత్సాహాల మధ్య జరిగిన ఈ వేడుకలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సందడితో ఆహ్లాదకర వాతావరణంలో ముగిశాయి.

## 26న కరాటేలో వరల్డ్ రికార్డ్ పోస్టర్ ఆవిష్కరణ



హైదరాబాద్, జూన్ 15: అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఈనెల 26వ తేదీన కాచిగూడలోని జీవీఆర్ కరాటే అకాడమిలో వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో కరాటేలో వరల్డ్ రికార్డ్ నిర్వహిస్తున్నట్లు అకాడమి డైరెక్టర్ డాక్టర్ జిఎస్ గోపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం కాచిగూడలోని అకాడమిలో వరల్డ్ రికార్డ్ పోస్టర్ను మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా ప్రాముఖ్యత పట్ల యువతలో అవగాహన కల్పించడానికి ఈ వరల్డరికార్డ్ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 26 సెక్లలో 6 మంది విద్యార్థుల తలలపై ఉంచిన 26 ఆపిల్స్ను హ్యాండ్ చాప్ స్ట్రైక్ ద్వారా పగలగొట్టి సరికొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పనున్నట్లు తెలిపారు. ఈ వినూత్న కార్యక్రమం ద్వారా ప్రదర్శన వేగం, కచ్చితత్వం, ధైర్యసాహసాలు, కరాటే నైపుణ్యానికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. సమాజానికి మంచి సందేశం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ రవికుమార్, గంగాధర్, రాథేశ్యామ్ తివారి, కల్పన తివారి, జి.అమృతరెడ్డి, గణసంతోషిణి రెడ్డి, అవిజ్ఞ వెంకట్ రెడ్డి, గౌతమి, అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.



## అన్నదానం.. మహా దానం

### బజరంగ్ సేన తెలంగాణ అధ్యక్షులు ఎన్.ఆర్. లక్ష్మణ రావు

హైదరాబాద్, జూన్ 15: పవిత్రమైన అమావాస్య సందర్భంగా, హైదరాబాద్‌లోని కోటి, రాణి పార్క్ సమీపంలో ఉన్న శ్రీ నల్ల పోచమ్మ ఆలయంలో అత్యంత భక్తిశ్రద్ధలతో చండీ హోమం నిర్వహించబడింది. ఈ పవిత్రమైన ఆచారంలో పాల్గొని, శాంతి, శ్రేయస్సు, రక్షణ, సమాజ సంక్షేమం కోసం చండీ దేవి ఆశీర్వాదం పొందడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. హోమం అనంతరం, భక్తులు, సాధారణ ప్రజల కోసం అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. మత, సామాజిక సేవ పట్ల తమ నిబద్ధతలో భాగంగా బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్. లక్ష్మణ రావు, ఆలయ కమిటీతో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై, మతపరమైన కార్యక్రమాలలో పాల్గొని, అన్నదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా జరగడానికి తమ సహకారం అందించిన భక్తులు, వాలంటీర్లు, మద్దతుదారులందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## 18న జర్నలిస్టుల "ఛలో హైదరాబాద్"

### ఉదయం 10 గంటలకు గన్ పార్క్ నుంచి ర్యాలీ ప్రారంభం

హైదరాబాద్, జూన్ 15: జర్నలిస్టుల సమస్య పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఈ నెల 18వ తేదీన జర్నలిస్టుల"ఛలో హైదరాబాద్" కార్యక్రమం చేపడుతున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్)వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రకటించారు. ఆ రోజు ఉదయం 10 గంటలకు రాష్ట్రం నలుమూలల నుంచి హైదరాబాద్ కు తరలివచ్చే జర్నలిస్టులతో అసెంబ్లీ వద్ద గల గన్ పార్క్ నుంచి ప్రదర్శన ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. ఈ నిరసన ప్రదర్శనలో జర్నలిస్టులతో పాటు వివిధ పత్రికల నిర్వహకులు, కేబుల్ టీవీ నిర్వాహకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ జర్నలిస్టుల పట్ల స్వరాష్ట్రంలోనే పాలకుల వివక్ష కొనసాగుతుందని, ముఖ్యంగా చిన్న మధ్య తరహా పత్రికలకు, వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగుతుందని మామిడి సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేండ్లు కావస్తున్నా జర్నలిస్టుల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కరించలేదని, గత ప్రభుత్వంలో మాదిరిగానే వివక్ష కొనసాగుతుందని ధ్వజమెత్తారు. చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ కు రెండేళ్ళుగా అడ్వర్టైజ్మెంట్ బిల్లులు ఇవ్వలేదని,అడ్వర్టైజ్మెంట్స్ తగ్గించారని అన్నారు. అన్ని మీడియా సంస్థలకు ప్రభుత్వం ఇవ్వాల్సిన పెండింగ్ బిల్స్ వెంటనే ఇవ్వాలని, చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ కు ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పత్రికలకు ఎంప్యానల్ తో సంబంధం లేకుండా నెలకు కనీసం ఒక అడ్వర్టయిజ్మెంట్ ఇవ్వాలని, ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని, చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని కోరారు.జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులతో పాటు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా హెల్త్ కార్డులు, భీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కేబుల్ టీవీ న్యూస్ ఛానళ్ళకు అక్రెడిటేషన్ కార్డులు పెంచాలని, ఇంటర్నెట్ ప్రోటోకాల్ (ఐపీ టీవి) న్యూస్ ఛానళ్ళకు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని, డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇళ్ళస్థలాల కేటాయింపు విషయంలో ప్రభుత్వం ఇంత వరకు సరైన నిర్ణయం తీసుకోకుండా నాన్చుడు ధోరణి అవలంభిస్తున్నదని, ఈ ధోరణి విడనాడి కొత్త పాలసీతో అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ళస్థలాలు మంజూరు చేయాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. అదే విధంగా సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ స్కీమ్ అమలు చేయాలని, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ డిమాండ్ల సాధనకై ఈనెల 18న తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమంలో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.




## హలో ఉప సర్పంచ్ 25 జూన్ చలో హైదరాబాద్

హైదరాబాద్ 15 జూన్ (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచ్‌ల ఫోరం ఆధ్వర్యంలో జూన్ 25, 2026న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు బొట్ల కార్తిక్ తెలిపారు.ఈ ధర్నాలో ప్రధానంగా ఉప సర్పంచ్‌ల చెక్ పవర్‌పై వస్తున్న వార్తలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఖండించాలని, అలాగే ఉప సర్పంచ్‌లకు రూ.5,000, వార్డ్ సభ్యులకు రూ.3,000 గౌరవ వేతనం ప్రకటించాలని డిమాండ్ చేయనున్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉప సర్పంచ్‌లు, వార్డ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని బొట్ల కార్తిక్ పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఉప సర్పంచ్‌ల సమస్యలను వెంటనే పరిష్కరించి గ్రామ పాలనలో వారి పాత్రను బలోపేతం చేయాలని ఆయన కోరారు.

**తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర కమిటీ ప్రకటింపు**

తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర కమిటీని ప్రకటించారు. రాష్ట్ర అధ్యక్షుడిగా బొట్ల కార్తిక్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కటకం స్వప్న నియమితులయ్యారు. కమిటీలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మామిడి కవిత, శ్రీనివాస్, దూస్సా కుమార్ బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రధాన కార్యదర్శులుగా ఎం. శ్రీనివాస్, ఎం. నరేష్, అధికార ప్రతినిధిగా కమలాకర్ రెడ్డి వ్యవహరించనున్నారు. రాష్ట్ర కార్యదర్శులుగా శ్రీధర్ గౌడ్, జానీ, సురేష్ నియమితులయ్యారు. రాష్ట్ర సభ్యులుగా ఈ. మహేష్, బి. కిషోర్ నాయక్, చిన్న బాలరాజు ఎంపికయ్యారు. ఉప సర్పంచ్‌ల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం, గ్రామీణ స్థానిక సంస్థల బలోపేతం కోసం రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు కొనసాగిస్తామని రాష్ట్ర అధ్యక్షుడు బొట్ల కార్తిక్ తెలిపారు. జూన్ 25న హైదరాబాద్‌లో నిర్వహించనున్న "హలో ఉప సర్పంచ్.. చలో హైదరాబాద్" ధర్నాను విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.

## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చున్ను పాషా



కూకట్‌పల్లి, జూన్ 15(వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ మూసాపేట్ డివిజన్ మాజీ అధ్యక్షుడు చున్ను పాషా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చున్ను పాషా మాట్లాడుతూ, భట్టి విక్రమార్క ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రజానాయకుడని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం మరియు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. అలాగే భట్టి విక్ర మార్కకు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు కలగాలని, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్ర ప్రజలకు మరింత సేవ చేసే అవకాశాలు లభించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.




## 17 నుండి 18 వరకు హైదరాబాదులో లీయాఫీ సర్వసభ్య సమావేశం

హైదరాబాద్, జూన్ 15: లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (లీయాఫీ - 1964) 17 నుండి18 వరకు జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని హైదరాబాదులో రెండు రోజులపాటు నిర్వహించనున్నారు. ఈనెల 17న ప్రారంభ సమావేశాన్ని హైదరాబాదులోని నాగోల్ లో గల శుభం కన్వెన్షన్ సెంటర్ లో ఏర్పాటు చేశారు. ఏజెంట్ల సంక్షేమం, ఐక్యత కోసం దేశంలోనే ఎన్నో కార్యక్రమాలు చేపట్టిన లీయాఫీకి ఎల్ఐసి లో ఉన్నతమైన గుర్తింపు ఉంది. బీమా రంగంలో డిజిటల్ ప్రవర్తన పై చర్చించడం, వినియోగదారుల సేవా ప్రమాణాలను మెరుగుపరచడం, ఏజెంటు, పాలసీదారుల సమస్యలపై చర్చించడం, ఏజెంట్లకు ఉన్నత ప్రమాణలతో కూడిన కంప్యూటర్ శిక్షణ ఇవ్వడం తదితర అంశాలను ఈ జనరల్ కౌన్సిల్ సమావేశంలో లీయాఫీ ప్రముఖులు చర్చిస్తారు. ఈ సమావేశానికి దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి 3000 పైగా సభ్యులు హాజరుకానున్నట్లు లీయాఫీ సంస్థ ఒక ప్రకటనలో తెలియజేసింది. ఎస్ బీ శ్రీనివాస చారీ సెక్రటరీ జనరల్ గా నియమితులయ్యారు. చైర్మన్ కాన్స్టిట్యూషనల్ కమిటీ కి బీ ఎన్ చారీ, రిసెప్షన్ కమిటీ చైర్మన్ గా సింగారపు శ్రీనివాస్, ప్రెస్ అండ్ పబ్లిసిటీ కమిటీ చైర్మన్ గా షేక్ షాజహాన్, ఉపాధ్యక్షులుగా ఎంఎస్ మూర్తి, కోశాధికారిగా బి శ్రీరామ్ లను నియమించారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ..

## స్నేహ బంధాలను మరింత బలోపేతం చేసుకుంటూ..




హైదరాబాద్, జూన్ 15: రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో 1975 నుండి 2026 వరకు పదవ తరగతి చదివిన విద్యార్థులు కలిసి సుమారు 3000 నుండి 5వేల మంది విద్యార్థులు ఎన్నో సంవత్సరాల తర్వాత ఒకే వేదిక పై పూర్వ విద్యార్థుల కలయిక చిన్ననాటి జ్ఞాపకాలు పాఠశాల అనుభవాలు గురువుల బోధనలు గుర్తు చేసుకుంటూ ఆనందోత్సవాలతో గడపడం ఎంతో సంతోషంగా ఉందని, మన బడిలో మన జ్ఞాపకాలు సమస్త పూర్వ విద్యార్థుల సందడి పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించుకుని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని పాత స్నేహితులను మరింత బలపరుచుకోవడం, సమాజసేవ కార్యక్రమాలు పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహకారం పై చర్చించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, విద్యార్థుల విజయాలు ఉద్యోగాలు వ్యాపారంగంలో సాధించిన ప్రగతిని పంచుకోవడం, స్నేహం శాశ్వతం జ్ఞాపకాలు చిరస్థాయం అనే భావనతో అందరూ ఆనందంగా గడపడం ఎంతో సంతోషాన్నిచ్చిందని, కాలం ఎంత దూరం చేసిన పాఠశాల అనుబంధం ఎన్నటికీ చెరిగిపోదని పూర్వ విద్యార్థుల సమ్మేళనం అనేది కేవలం కలయిక కాదు మనసులను మళ్లీ దగ్గర చేసే ఆప్యాయ వేదిక అందరం కలుద్దాం ఆనందంగా ఉందామని పాత జ్ఞాపకాలను మర్చిపోకుండా, భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా నిలబడదామని, పూర్వ విద్యార్థుల ఆత్మ సమ్మేళనం అనేది కేవలం ఒక సమావేశం మాత్రమే కాదు మధుర జ్ఞాపకాలను మళ్లీ గుర్తు చేసుకుంటూ స్నేహ బంధాలను పునరుద్ధరుచుకునేందుకే అపూర్వమైన వేడుక విద్యార్థి దశలో కలిసి గడిపిన మధుర క్షణాలు గురువుల బోధనలు పాఠశాల అనుభవాలు ఈ సమ్మేళనం ద్వారా మరోసారి కండ్ల ముందు నిలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ విద్యాబోధన వ్యాపార రంగాల్లో సాధించిన విజయాలను పరస్పరం పంచుకుంటూ ప్రస్తుత విద్యార్థులకు మార్గదర్శకంగా నిలవాలని సంకల్పించారు. గురువులకు ఘనంగా సన్మానిస్తూ వారి సేవలను స్మరించుకున్నారు. ఆత్మీయ కలయిక పాత స్నేహితులను మరింత బలోపేతం చేయడమే కాకుండా సమాజాభివృద్ధికి మరియు పాఠశాల పురోగతికి పూర్వ విద్యార్థుల సహకారం అందించే వేదికగా నిలుస్తుందని అన్నారు. జ్ఞాపకాలను నెమరు వేసుకుందాం మన బంధాలను చిరకాలం కొనసాగిద్దాం అనే సందేశంతో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆనందోత్సవాల మధ్య విజయవంతంగా జరిగింది, ఈ కార్యక్రమంలో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే పామెన భీం భరత్, తెలంగాణ హైకోర్టు మాజీ గవర్నమెంట్ లీడర్ లింగాల సుధీర్, కే. సత్తయ్య ఏసిపి ఇంటెలిజెన్స్, డాక్టర్. సత్తయ్య, హైకోర్టు న్యాయవాది పి. కృష్ణయ్య తదితరులు ఈ కార్యక్రమంలో తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఎప్పటికీ ఇలాంటి కార్యక్రమాలు జరుపుకోవాలని కోరారు.



# సంఘ బలోపేతానికి కృషి చేస్తా..

## రాష్ట్ర ప్రసార కార్యదర్శి ప్రవీణ్ కుమార్ పటేల్

## తెలంగాణ మున్నూరు కాపు పటేల్ సంఘం రాష్ట్ర ప్రసార కార్యదర్శిగా లక్కాకుల ప్రవీణ్ కుమార్ పటేల్ నియామకం

హైదరాబాద్, జూన్ 16 (వాయిస్ టుడే): హైదరాబాద్ బర్కత్‌పురలోని తెలంగాణ మున్నూరు కాపు పటేల్ సంఘం రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం లక్కాకుల ప్రవీణ్ కుమార్ పటేల్‌ను తెలంగాణ మున్నూరు కాపు పటేల్ సంఘం రాష్ట్ర ప్రసార కార్యదర్శిగా నియమించి, నియామక పత్రాన్ని అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు పటేల్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ, సంఘాన్ని రాష్ట్రవ్యాప్తంగా మరింత బలోపేతం చేసే లక్ష్యంతో ఒక లక్ష మంది సభ్యులతో రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా, మండల, నియోజకవర్గ, గ్రామ స్థాయి కమిటీల ద్వారా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహిస్తామని వెల్లడించారు.

లక్కాకుల ప్రవీణ్ కుమార్ పటేల్ గత ముప్పై సంవత్సరాలుగా జర్నలిస్టుగా సేవలందిస్తున్నారు. ఆయన "మున్నూరు వాణి" పత్రిక ఎడిటర్‌గా పనిచేస్తూ మున్నూరు కాపు సమాజ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారు. అలాగే వేములవాడ మున్నూరు కాపు సత్రం ట్రస్ట్ వ్యవస్థాపక సభ్యుడిగా సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ పటేల్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రసార కార్యదర్శిగా తనపై ఉంచిన నమ్మకానికి సంఘ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ కొండ దేవయ్య పటేల్ గత రెండు దశాబ్దాలుగా మున్నూరు కాపు సమాజ ఐక్యత, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. సంఘం బలోపేతం, విస్తరణ కోసం రాష్ట్ర ప్రసార కార్యదర్శిగా పూర్తి స్థాయిలో పనిచేస్తానని ఆయన తెలిపారు.

# 17న మున్నూరుకాపు ప్రజాప్రతినిధుల అభినందన సత్కార సభ




హైదరాబాద్, జూన్ 15 (వాయిస్ టుడే): తెలంగాణ ప్రభుత్వంలో ఇటీవల కీలక పదవులకు నియమితులైన మున్నూరుకాపు ప్రజాప్రతినిధులకు ఈ నెల 17న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఘనంగా అభినందన సత్కార సభ నిర్వహించనున్నట్లు మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర నాయకులు తెలిపారు. సోమవారం కాచిగూడలో నిర్వహించిన మీడియా సమావేశంలో మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పుట్టం పురుషోత్తంరావు, ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య, కార్యక్రమ కన్వీనర్ మంగళారపు లక్ష్మణ్, కో-కన్వీనర్ ఈసంపెల్లి వెంకన్న ఈ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు (బీసీ సంక్షేమం, అభివృద్ధి) వి. హనుమంతరావు, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ గద్వాల విజయలక్ష్మి, మున్నూరుకాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి, వైస్ చైర్మన్ అల్లం భాస్కర్లను ఘనంగా సత్కరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ చీఫ్ విప్ ఆది శ్రీనివాస్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీలు మల్కా కొమురయ్య, శంభిపూర్ రాజు, దండె విఠల్ తదితరులు హాజరుకానున్నట్లు వెల్లడించారు. మున్నూరుకాపు సామాజిక వర్గానికి చెందిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# పారదర్శకంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## తుంబూరు దయాకర్ రెడ్డి

ఖమ్మం, జూన్ 15 (వాయిస్ టుడే): "అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎలాంటి మధ్యవర్తులు లేకుండా, వంద శాతం పారదర్శకంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన 46 మంది లబ్ధిదారులకు రూ.16,64,500 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ నిధులు కొండంత అండగా నిలుస్తున్నాయన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాల మేరకు రూపాయి కూడా పక్కదారి పట్టకుండా, ఎలాంటి మధ్యవర్తులు లేకుండా పారదర్శకంగా పంపిణీ చేస్తూ నేరుగా లబ్ధిదారుల చేతులకే ఈ ఆర్థిక సాయం అందేలా చూస్తున్నామని వివరించారు. కార్పొరేట్ వైద్య భారాన్ని మోయలేక సతమతమవుతున్న పేద కుటుంబాలకు ఈ సీఎంఆర్ఎఫ్ సహాయం ఎంతో భరోసానిస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే వేదికగా ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం నిరంతరం అందుబాటులో ఉంటుందని దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం

ఖమ్మం కార్పొరేషన్, జూన్ 15 (వాయిస్ టుడే): కేంద్రంలో పాలన కొనసాగిస్తున్న బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక పట్టణ శివారు ప్రాంతాలు అన్నింటిని మున్సిపాలిటీలలో కార్పొరేషన్లలో కలిపి కోట్లాదిమందికి ఉపాధి హామీ పనిని తొలగించడం జరిగింది. దీని ఫలితంగా పట్టణ గ్రామీణ ప్రాంత ప్రజలు ఆర్థిక సంక్షోభంలోకి కూరుకుపోయి కొనుగోలు శక్తి పడిపోయి దీనస్థితిలో కుటుంబాలు గడుపుతున్నారు అర్ధాకలితో జీవిస్తున్నారు ఇంకా పట్టణ గ్రామీణ ప్రాంతాలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నాయి రైతు కూలీలు వ్యవసాయ పనులపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు వ్యవసాయ పనులు లేని పరిస్థితుల్లో ఈ ఉపాధి హామీ పని వారికి ఆసరాగా నిలబడుతూ వస్తున్నది ఉపాధి పనిని తొలగించడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని పట్టణ ప్రాంతాలలో ఉపాధి పని కల్పించాలని మరియు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు చేసిన వాగ్దానం అమలు చేయాలని పట్టణ ప్రాంతాల్లో సంవత్సరానికి 150 రోజులు పని కల్పిస్తామని రోజు కూలి 400 ఇస్తామని హామీ ఇచ్చారు మరోవైపు రైతు కూలీలందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు అందిస్తామని హామీ ఇచ్చారు ప్రభుత్వ ఏర్పడి రెండున్నర సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఇంతవరకు అమలు లేదు ఎప్పటికైనా ప్రభుత్వం ఈ హామీని నిలబెట్టుకోవాలని వెంటనే అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎర్ర శ్రీనివాసరావు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై విక్రం ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈరోజు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కావాలనే ఉపాధి హామీ పనులు తగ్గించాలని కుట్ర పన్నుతుంది పనిలో భాగంగా కేంద్ర బడ్జెట్లో సంవత్సరానికి నాలుగు లక్షల కోట్లు కేటాయించాలి కానీ కేవలం 69 వేల కోట్లు మాత్రమే కేటాయిస్తున్నారు వంద రోజులు జరగవలసిన పని 50 .60 రోజులు మాత్రమే జరుగుతుంది దీనివల్ల గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలు పేద ప్రజలు పనులు దొరక్క తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు. నేడు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దుచేసి. ఉపాధి హామీకి హాని కలిగించే వి బి జి రాంజీ బిల్లు తీసుకురావడం మోడీ ప్రభుత్వ దుర్మార్గపు చర్య. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వాలు 40 శాతం నిధులు ఇవ్వాలని అప్పుడే ఉపాధి హామీ పనులు కొనసాగిస్తామని కేంద్ర ప్రభుత్వం బెదిరిస్తుంది . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు పెట్టుబడుదారు శక్తులకు దేశ సంపాదన కట్టబెట్టకుండా. దేశానికి ఉత్పత్తి శక్తులైన రైతు కూలీలకు రైతులకు కార్మిక వర్గానికి దోహదపడే చర్యలు చేపట్టాలని వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని తెలియజేశారు భవిష్యత్తులో పట్టణ ప్రాంతాలలో ఉపాధి పనులు కల్పించ కపోతే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరగబోయే పోరాటాలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వస్తుందని అన్నారు.. ఇంకా ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం డివిజన్ కార్యదర్శి పడగల నాగేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు గద్దల రత్తమ్మ మొర్రి మేకల వెంకన్న సారంగి పాపారావు వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం డివిజన్ నాయకులు అగ్రహారం సైదులు కూచిపూడి నరేష్. ఎస్.కె హిమం గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బోడబట్ల సుదర్శన్ గద్దల జనార్ధన్ పెంటయ్య భద్రం రెడ్డి మధు పడిగల వీరయ్య మత్స్య కార్మిక సంఘం పగడాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్



ఖమ్మం, జూన్ 15( వాయిస్ టుడే): ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామ కాంగ్రెస్ ఆర్గనైజర్ సాగుర్తి ఫిలిప్ గ్రామంలోని సర్వే నెంబర్ 188, 190, 119 లో ఎస్సీ ఎస్టీ వారు తాత ముత్తాతల కాలం నుంచి వ్యవసాయం చేస్తున్నారని, వీరికి వ్యవసాయ పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం 32వ వార్డు బొక్కల గడ్డకు చెందిన టి.ఉమా రాణి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కొణిజర్ల మండలం మల్లుపల్లి రెవెన్యూ గ్రామానికి చెందిన కె.రమేష్ బాబు తనకు సర్వే నెంబర్ 24/హెచ్/6 లో 2 ఎకరాల 31 గుంటల భూమి ఉందని సీతారాం బంజర మేజర్ కాలువ నుండి మా పొలంకి పంట కాలువ ఉందని, పై భాగంలో ఉన్న రైతులు కాలువను ఆక్రమించి ఫెన్సింగ్ వేశారని సాగునీరు రావడం లేదని, తమకు కాలువ సౌకర్యం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కొణిజెర్ల కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం మోతీనగర్ కు చెందిన కే.వెంకట కృష్ణ తమ ఇంటికి మిషన్ భగీరథ పైప్ లైన్, రోడ్డు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సంబంధిత అధికారులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సింగరేణి మండలం బొక్కలతండా గ్రామానికి చెందిన ఏ. రామారావు తన ఇంటి స్థలంలో 2 విద్యుత్ స్తంభాలు ఉన్నాయని, వీటి వల్ల ఇంటినిర్మాణానికి ఆటంకం కల్గుతున్నందున ఆ స్తంభాలు తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎస్ఈ టిజి ఎన్పిడిసిఎల్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది పోస్టులను భర్తీ చేయండి

ఖమ్మం కార్పొరేషన్ జూన్ 15 ( వాయిస్ టుడే ): సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం సిహెచ్ శిరోమణి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిపిఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు ఆవుల అశోక్ మాట్లాడుతూ గత మూడున్నర ఏళ్ల క్రితం ఖమ్మంలో మెడికల్ కళాశాల ఏర్పాటయింది దీని యొక్క ముఖ్య ఉద్దేశం ఖమ్మం ప్రధాన ఆసుపత్రికి జిల్లా నలుమూలల నుండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని భావించారు. వస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి అధికారులు అసలు విషయాలను ప్రక్కన పెట్టి రోగులను ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య సిబ్బంది పోస్టులను నిలిచిపోయిన ఆస్మాల్టిక్ సేవలు ఉచితంగా అందక ప్రజలు నరకయాతన పడుతున్నార నీ ఆయన అన్నారు. మోకాలు ఆపరేషన్లకు ఇతర సర్జరీలకు ఆరోగ్యశ్రీ ద్వారా నిర్వహిస్తున్న ఆ బిల్లులకు సంబంధించి కాంట్రాక్టర్లకు నిధులు ఇప్పించడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని ఆయన ఆవేద వ్యక్తం చేశారు. మోకాలి ఆపరేషన్ ఇంప్లాంట్స్ సరఫరా చేసిన వ్యక్తులకు కనీసం మూడు లక్షల మేరకు డబ్బులు ఖర్చువుతున్నాయి ప్రభుత్వం వెంటనే స్పందించి ఆరోగ్యశ్రీకి ప్రత్యేక బడ్జెట్ ని కేటాయించి రోగులను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి ఝాన్సీ నాయకులు సిహెచ్ శిరోమణి కోయిల శ్రీనివాస్ కంకణాల శ్రీనివాస్ ప్రతాపునేని శోభ కీలోతు లక్ష్మణ్ తేజ నాయక్ ఎన్ వి రాకేష్ కంకణాల శ్రీనివాస్ జై భరత్ ధరావత్ లక్ష్మణ్ రామనాథం పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు భూములకు22-ఏ నుంచి మోక్షం కల్పించండి

**సర్వే నెంబర్‌లోని మొత్తం విస్తీర్ణం నిషేధిత జాబితాలో పెట్టడం అభ్యంతరం**

**రిజిస్ట్రేషన్ నిషేధిత జాబితాను సవరించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు విన్నవించిన బిల్డర్లు**

**సానుకూలంగా స్పందించిన కలెక్టర్ మను చౌదరి IAS**

**త్వరలోనే సబ్ రిజిస్ట్రార్లతో సమావేశం నిర్వహించి సమస్య పరిష్కరిస్తామని హామీ.**



మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, జూన్ 15 : ప్రైవేటు భూములను రిజిస్ట్రేషన్ నిషేధిత జాబితా నుంచి విముక్తి కల్పించాలని బిల్డర్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్‌ను అభ్యర్థించారు. గత రెండు వారాల కిందట నుంచి ఉప్పల్, నారపల్లి, ఘట్‌కేసర్ సబ్ రిజిస్ట్రార్ల పరిధిలో ప్రైవేటు భూములు, ప్లాట్లు రిజిస్ట్రేషన్ కావడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఏవీ కన్ ట్రక్షన్స్ ఎండీ, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, ఉప్పల్ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల సత్యనారయణ ఆధ్వర్యంలో సోమవారం బోడుప్పల్, ఘట్కేసర్ మున్సిపల్ సర్కిల్స్ పరిధిలోని రియాల్టర్లు, బిల్డర్లు, బయ్యర్లు, వివిధ కాలనీల ప్రతినిధులు అంతాయిపల్లిలోని కలెక్టర్ కార్యాయలంలో మేడ్చల్ కలెక్టర్‌ను ప్రత్యేకంగా కలిసి రిజిస్ట్రేషన్ల సమస్యలపై మొరపెట్టుకున్నారు. ఒక సర్వే నెంబర్‌లోని కొంత విస్తీర్ణం మాత్రమే ప్రభుత్వ భూమిగా నమోదై ఉన్నప్పటికీ ఆ సర్వే నెంబర్‌లోని మొత్తం భూ విస్తీర్ణంను 22-ఏ లో చేర్చడం వలన పట్టాదారులు, రియాల్టర్లు, బిల్డర్లు, బయ్యర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములను, ఆస్తులను కాపాడుతూనే తమకు చెందిన ప్రైవేటు భూములను రిజిస్ట్రేషన్ నిషేధిత జాబితా నుంచి విముక్తి కల్పించాలని కలెక్టర్‌ను కోరారు.

**22-ఏ ను సవరించాలి.**

ఇటీవల రూపొందించిన 22-ఏ జాబితాను పుఃన పరిశీలించి, క్షేత్రస్థాయి విచారణ అనంతరం ఆ జాబితాను సవరించాలని కోరారు. ముఖ్యంగా మేడిపల్లి, ఘట్కేసర్ మరియు చుట్టుపక్కల రెవెన్యూ గ్రామాలలో ప్రైవేటు పట్టా భూములలోని లేఅవుట్‌లలోని ప్లాట్ యజమానులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని కలెక్టర్‌కు తెలిపారు. ప్రభుత్వ అనుమతితో ఎన్నో యేండ్ల కిందట లేఅవుట్‌లుగా అభివృద్ధి చేసిన ప్రైవేటు భూములలోని ప్లాట్లను కొత్తగా నిషేధిత ఆస్తుల జాబితాలో దర్శనమిస్తుండటంపై బిల్డర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ప్లాట్ యజమానులు, బిల్డర్లు, కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ఆధారాలతో సహా కలెక్టర్‌కు వినితి పత్రం అందించారు. జక్క వెంకట్ రెడ్డి సారధ్యంలో కలిసిన బిల్డర్లు, రియాల్టర్లతో కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించారు. సమస్య ఎక్కడెక్కడ ఉంది, క్షేత్రస్థాయిలో తలెత్తుతున్న సమస్యలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ప్రభుత్వ భూములను, ఆస్తులను మాత్రమే రిజిస్ట్రేషన్ నిషేధిత జాబితాలో చేర్చామని, సబ్ రిజిస్ట్రార్లతో త్వరలోనే సమావేశం నిర్వహించి సమస్యను పరిష్కరిస్తామని బిల్డర్లకు హామీ ఇచ్చారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో బోడుప్పల్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవిగౌడ్, పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి, మాజీ కార్పోరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, ఉప్పల్ బిల్డర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సామ సతీష్ రెడ్డి, బిల్డర్లు రమేష్, జనార్ధన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రాజేష్ రెడ్డి, మల్లారెడ్డి, బాల్‌రెడ్డి, అరుణ్, నర్సింహ్మారెడ్డి, కోనేటి వెంకట్, యాసారం శ్రీనివాస్, మునికుంట కిరణ్ గౌడ్, అశోక్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

**కలెక్టర్ దృష్టికి బిల్డర్లు తీసుకెళ్లిన పలు ప్రధాన సమస్యలు.**

పీర్జాదిగూడ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెం. 46లోని బుద్దా నగర్ కాలనీలోని మొత్తం భూమి లేఅవుట్‌లుగా మార్చడం జరిగింది. ఇందులో గజం కూడా వ్యవసాయ భూమి లేదు. అయినప్పటికీ, సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం నిర్వహించే రికార్డుల ప్రకారం కేవలం 31 చదరపు గజాల భూమి నిషేధిత జాబితాలో చూపిస్తుంది. దీంతో దాదాపు 400 ప్లాట్లు రిజిస్ట్రేషన్ నిషేధిత జాబితాలో చూపిస్తున్నాయి. ఫలితంగా ప్లాట్ల యజమానులు భయాందోళన చెందుతున్నారు. క్రయ విక్రయదారులు, ప్లాట్ల యజమానులు తమతమ ఆస్తులను రిజిస్టర్, తాకట్టు, బదిలీ చేసుకోలేకపోతున్నారు.సాలార్‌జంగ్ కంచా రెవెన్యూ గ్రామంలోని సర్వే నెం. 1 (పాక్షికంగా), 10 మరియు 11 సీలింగ్ మిగులు భూములుగా నమోదు చేయబడ్డాయి, మరియు సీలింగ్ చర్యలు కేవలం ఆ సర్వే నంబర్లకు మాత్రమే వర్తిస్తాయి. కానీ మొత్తం భూములను రిజిస్ట్రేషన్ నిషేధిత జాబితాలో చేర్చారు. అలాగే పర్వతాపూర్ గ్రామంలోని సర్వే నెం. 16, 17లను సాలార్జంగ్ కంచె రెవెన్యూ గ్రామంలో చేర్చారు.ఆయా సర్వే నంబర్ల పరిధిలోని ప్రైవేట్ యజమానులకు చెందిన భూములన్నింటినీ సెక్షన్ 22-ఎ పరిధిలో చేర్చరు. దీంతో రిజిస్ట్రేషన్లు కావడం లేదు.పర్వతాపూర్ గ్రామానికి చెందిన సర్వే నంబర్లు 26, 27, 28, 29లలో ఈ భూములు ఇప్పటికే 'సీలింగ్ మిగులు భూమి' నుండి మినహాయించారు. ప్రభుత్వ రికార్డులలో కూడా నమోదై ఉంది. అయినప్పటికీ, ఈ సర్వే నంబర్లు ఇప్పటికీ నిషేధిత జాబితాలోనే కొనసాగుతున్నాయి, దీనివల్ల భూ యజమానులు, బిల్డర్లు, కొనుగోలుదారులు అనవసరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రిజిస్ట్రేషన్ నిషేధిత జాబితా నుండి సర్వే నంబర్లు 26, 27, 28, 29ల పరిధిలోని భూములను రిజిస్ట్రేషన్ శాఖ రిజిస్ట్రేషన్ నిషేధిత జాబితా రికార్డుల నుంచి తొలగించాలని కోరారు. మేడిపల్లి రెవెన్యూ గ్రామం సర్వే నంబర్ 42, భారత్‌పురి కాలనీలో అర్బన్ ల్యాండ్ సీలింగ్ (ULC) కింద కేవలం 3,351 చదరపు గజాల భూమి మాత్రమే ఉంది. కానీ, మొత్తం సర్వే నంబర్‌ను సెక్షన్ 22-ఎ పరిధిలో చేర్చడం వల్ల నిజమైన ఆస్తి యజమానులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మేడిపల్లి రెవెన్యూ గ్రామంలోని 62 సర్వే నంబర్‌లోని లేఅవుట్‌ను హెచ్ఎండీఏ ల్యాండ్ పూలింగ్ ద్వారా 'భూ సేకరణ చేసి లేవుట్ అభివృద్ధి చేశారు. ఇందులో రైతులకు ప్లాట్లు కేటాయించగా, మిగిలిన ప్లాట్లను బహిరంగ వేలం ద్వారా విక్రయించారు. అయినప్పటికీ, మొత్తం సర్వే నంబర్‌ను సెక్షన్ 22-ఎ ఆంక్షల పరిధిలో ఉంచారు.సర్వే నంబర్లు 44, 45, 46, గ్రాడు కాలనీ, మేడిపల్లి రెవెన్యూ గ్రామంలో యూఎల్‌సీ కింద కేవలం 581 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన ప్లాట్ నంబర్లు 95 మరియు 96 మాత్రమే ఉన్నాయి. కానీ 20 ఎకరాలకు పైగా విస్తరించి ఉన్న మొత్తం లేఅవుట్‌ను సెక్షన్ 22-ఎ పరిధిలో చేర్చడం వల్ల వందలాది మంది నిజమైన ప్లాట్ యజమానులు ఇబ్బంది పడుతున్నారు.

పోచారం రెవెన్యూ గ్రామం సర్వే నంబర్ 50 మొత్తం 244 ఎకరాల విస్తీర్ణంలో, కేవలం 102.01 ఎకరాల భూమి మాత్రమే హౌసింగ్ బోర్డుకు చెందినది. మిగిలిన భూమి ఇప్పటికే నివాస లేఅవుట్లుగా అభివృద్ధి చేయబడింది. అయినప్పటికీ, మొత్తం సర్వే నంబర్‌ను హౌసింగ్ బోర్డు భూమిగా నమోదు చేసి, సెక్షన్ 22-ఎ పరిధిలో చేర్చారు.అలాగే పోచారం రెవెన్యూ గ్రామంలోని సర్వే నం. 2 -- 25 ఎకరాల 20 గుంటలు, సర్వే నం. 6 -- 4 ఎకరాల 39 గుంటలు, సర్వే నం. 7 -- 10 ఎకరాల 09 గుంటలు, సర్వే నం. 8 -- 14 ఎకరాల 10 గుంటలు, సర్వే నం. 9 -- 13 ఎకరాల 28 గుంటలు, సర్వే నం. 10 -- 179 ఎకరాల 20 గుంటలు, సర్వే నం. 12 -- 2 ఎకరాల 02 గుంటలు, సర్వే నం. 13 -- 2 ఎకరాల 11 గుంటలు, సర్వే నం. 36 -- 80 ఎకరాల 00 గుంటలు, సర్వే నం. 41 -- 216 ఎకరాల 20 గుంటలు, సర్వే నం. 44 -- 32 ఎకరాల 00 గుంటలు, సర్వే నం. 45 -- 5 ఎకరాల 38 గుంటలు, సర్వే నం. 48 -- 13 ఎకరాల 16 గుంటలు, సర్వే నం. 49 -- 9 ఎకరాల 34 గుంటలు, సర్వే నం. 50 -- 126 ఎకరాల 00 గుంటలు, సర్వే నం. 51 -- 7 ఎకరాల 26 గుంటలు సర్వే నం. 54 -- 10 ఎకరాల 37 గుంటల భూమి ఇప్పటికే లేఅవుట్లు, నివాస కాలనీలు, గృహ స్థలాలుగా అభివృద్ధి చేశారు. ఈ భూములలో మొత్తం నిర్మాణాలు ఉన్నాయి. అయినప్పటికీ, ఇవి ఇప్పటికీ సెక్షన్ 22-ఎ పరిధిలోనే ఉన్నాయి. చెంగిచెర్ల రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబర్లు 33, 33/11 మరియు 33/12 సర్వే నం. 33/1లో అటవీ, ప్రభుత్వ భూమి, స్మశానవాటిక, విద్యుత్ సబ్‌స్టేషన్‌తో సహా ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన భూమి ఉంది. అయితే సర్వే నంబర్లు 33/2, 33/3, 33/4, 33/5, 33/6, 33/7 అనేవి ప్రైవేట్ పట్టా భూములున్నాయి. సర్వే నంబర్లు 33/8, 33/9 మరియు 33/10 అనేవి ట్రస్ట్ భూములున్నాయి. ఈ భూములు అటవీ, ప్రభుత్వ, సీలింగ్ మిగులు భూముల పరిధిలోకి రావు. కానీ నిషేధిత జాబితాలో కేవలం సర్వే నంబర్లు 33/1, 33/11, 33/12 మాత్రమే ఉన్నప్పటికీ, సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం సర్వే నంబర్లు 33/2 నుండి 33/7 వరకు ఉన్న భూముల రిజిస్ట్రేషన్‌ను అనుమతించడం లేదు. బోడుప్పల్ పరిధిలోని పలు సర్వే నెంబర్లు వక్ఫ బోర్డు జాబిలో చేర్చారు. ఈ సర్వే నెంబర్లను పునపరిశీలించి రిజిస్ట్రేషన్లు జరిగేలా చర్యలు తీసుకోవాలి. దీనివల్ల నిజమైన భూ యజమానులు, ప్లాట్ కొనుగోలుదారులు, బిల్డర్లు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వీటితో పాటు ఘట్‌కేసర్, నారపల్లి, ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ల పరిధిలో రిజిస్ట్రేషన్ నిషేధిత జాబితాలో చేరిన ప్రైవేటు భూములను వెంటనే విడుదల చేయాలని కలెక్టర్‌కు సమర్పించిన వినతి పత్రంలో పేర్కొనడం జరిగింది.



## సుమారు 60 లక్షల పైన సిసి రోడ్డు మరియు డ్రైనేజీల నిర్మాణాల ప్రొసీడింగ్ కాపీలను అందజేసిన ముధోల్ మాజీ శాసనసభ్యులు శ్రీజీ విట్టల్ రెడ్డి



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్ 15: నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని పలు గ్రామాలలో సుమారు 60 లక్షలకు పైగా సిసి రోడ్డు పనులు మరియు డ్రైనేజీ పనులు మంజూరు చేసి ఇచ్చినందుకు లిమన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ రేవంత్ రెడ్డి కి మరియు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి గౌరవనీయులు శ్రీ జూపల్లి కృష్ణారావు కి మరియు ముధోల్ మాజీ శాసనసభ్యులు శ్రీ జి. విఠల్ రెడ్డి కిలి మా లోకేశ్వరం మండల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన నాయకులు. ఈ కార్యక్రమంలో రాజుర సర్పంచ్ ముత్తగౌడ్, మాజీ ఎంపీటీసీ సాయి రెడ్డి,కనకాపూర్ మాజీ సర్పంచ్ నరేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగయ్య,నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ రాజారెడ్డి, చిన్నయ్య, నర్సారెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.





## నేటి నుంచి లక్ష మందికి అల్పాహారం

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్15: భైంసా మండలంలోని మంజీరీ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ ఆనంద్రావు పాటిల్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆనంద్రావు పాటిల్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తోందని, ఈ విద్యా సంవత్సరంనుంచి విద్యార్థులకు ఉదయం అల్పాహారం కూడా అందించాలని నిర్ణయించడం అభినందనీయమని అన్నారు. ఈ పథకం ద్వారా విద్యార్థుల ఆరోగ్యం మెరుగుపడి, చదువుపై మరింత ఆసక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ గొప్ప నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తాయని అన్నారు.




## భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

**సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహణ**

**దివ్యాంగులకు వీల్‌చైర్ల పంపిణీ**
**-- శాంతి నిలయంలో అన్నదాన కార్యక్రమం**

ఖమ్మం (వాయిస్ టుడే ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదినాన్ని పురస్కరించుకుని మధిర నియోజకవర్గంలోని బోనకల్ మండలం శాంతి నిలయంలో సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సీపీఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు చల్లా ప్రతిభా రెడ్డి ఆధ్వర్యంలో దివ్యాంగులకు వీల్‌చైర్లను పంపిణీ చేయడంతో పాటు నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న భట్టి విక్రమార్క జన్మదినాన్ని సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. సమాజంలోని పేదలు, దివ్యాంగులకు అండగా నిలవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు భట్టి విక్రమార్క అందిస్తున్న ప్రజా సేవలను కొనియాడుతూ ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముస్తికుంట గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సీపీఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

**వృద్ధాశ్రమంలో అన్నదానం**
**-- కేక్ కటింగ్‌తో జన్మదిన వేడుకలు**





బోనకల్లు (వాయిస్ టుడే) : తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదినాన్ని పురస్కరించుకుని బోనకల్లు మండల కేంద్రంలోని వృద్ధాశ్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు అన్నదానం చేపట్టి, కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న భట్టి విక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. సమాజంలోని వృద్ధులు, నిరుపేదలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు, పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్, రావినూతల సర్పంచ్ బద్రు నాయక్, మాజీ జెడ్పీటీసీ సుధీర్ బాబు, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావుతో పాటు వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.



## ఓటర్ల జాబితా సవరణలో అప్రమత్తంగా ఉండాలి

**వైరాలో కాంగ్రెస్ బీఎల్ఏలకు ప్రత్యేక అవగాహన శిక్షణ**

వైరా (వాయిస్ టుడే ప్రతినిధి) : ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లకు (బీఎల్ఏలు) ప్రత్యేక అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించడం, అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయించడం, జాబితాలోని లోపాలను సరిదిద్దడం వంటి అంశాలపై సమగ్రంగా శిక్షణ అందించారు. ఈ కార్యక్రమానికి వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొన్నారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితాకు దూరం కాకుండా బీఎల్ఏలు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించి కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు, చిరునామా మార్పులు, ఇతర సవరణలను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని కోరారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పార్టీ నాయకులు, బీఎల్ఏలు అత్యంత ప్రాధాన్యతతో తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయించేందుకు కృషి చేయాలని అన్నారు. పీసీసీ అధికార ప్రతినిధి లోకేష్ యాదవ్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా పారదర్శకంగా, తప్పుల్లేకుండా ఉండేందుకు బీఎల్ఏల పాత్ర కీలకమని తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పూర్తిగా అధ్యయనం చేసి వాటి ప్రకారం విధులు నిర్వహించాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో ఓటర్ల నమోదు ప్రక్రియ, అభ్యంతరాల స్వీకరణ, సవరణల దరఖాస్తుల సమర్పణ, వివిధ ఫారమ్‌ల వినియోగం తదితర అంశాలపై సవివరంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ లెవల్ ఏజెంట్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పోడు రైతుల ఆగ్రహం.. తహసిల్దార్ కార్యాలయం ముట్టడి

**రుణమాఫీ వెంటనే అమలు చేయాలి..**

**లేకుంటే ఉద్యమం ఉధృతం: భూక్యా వీరభద్రం**

వైరా (వాయిస్ టుడే ప్రతినిధి) : ఏన్కూర్ మండలంలో పోడు రైతుల సమస్యల పరిష్కారం, పంట రుణాల మాఫీ కోసం గిరిజన రైతులు సోమవారం భారీ ఆందోళన చేపట్టారు. గిరిజన సంఘం ఆధ్వర్యంలో వందలాది మంది రైతులు తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడి చేసి ధర్నా నిర్వహించారు. మూలపోచారం, రంగాపురం, నెమలిపురి, రామ్‌నగర్ తండా గ్రామాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యాలయం ఎదుట బైఠాయించి తమ నిరసన వ్యక్తం చేశారు. పంట రుణాలను తక్షణమే మాఫీ చేసి గిరిజన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. జిల్లా కలెక్టర్, ఐటీడీఏ అధికారులు వెంటనే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో హక్కు పత్రాల ఆధారంగా తీసుకున్న పంట రుణాలు ఇప్పటికీ మాఫీ కాకపోవడంతో గిరిజన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకుల నుంచి ఒత్తిళ్లు పెరుగుతున్నాయని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. వెంటనే రుణమాఫీ అమలు చేసి కొత్త పంట రుణాలు మంజూరు చేయాలని, లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకునే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. అనంతరం గిరిజన రైతులు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ సీహెచ్ శేషగిరిరావుకు సమర్పించారు. గిరిజన రైతుల సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యే వరకు సీపీఎం ఆధ్వర్యంలో ఉద్యమం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బానోత్ బాలాజీ, సీపీఎం మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు, సీఐటీయూ మండల కార్యదర్శి ఏర్పుల రాములు, ఇటికాల లెనిన్, భూక్యా లక్ష్మ, కలసాని సాయి తదితరులు పాల్గొని రైతులకు సంఘీభావం తెలిపారు.



# ఖమ్మంలో ఘనంగా భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

ఖమ్మం కార్పొరేషన్, జూన్ 15 ( వాయిస్ టుడే ): జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు జన్మదినోత్సవమును పురస్కరించుకొని నూతి సత్యనారాయణ గౌడ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ శ్రేణులతో కలిసి కేక్ కటింగ్ చేసి మిఠాయిలు పంచి రక్తదాన శిబిరం నిర్వహించనైనది.అనంతరం 300 మంది వికలాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసినారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రగతిశీల ప్రజాస్వామ్య భావజాలం పుణికిపుచ్చుకున్న మహానేతఅని,

1961 జూన్ 15న అఖిలాండ,మాణిక్యమ్మ పుణ్య దంపతులకు తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో జన్మించారని, ఆయన హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉన్నత విద్యను అభ్యసించి ఆయన అన్న మల్లు అనంతరాములు నాగర్ కర్నూల్ లోక్ సభ నియోజకవర్గ మాజీ పార్లమెంట్ సభ్యులు మరణానంతరం భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో చేరి అంచలంచెలుగా జాతీయ స్థాయి నేతగా ఎదిగినారని,ఆంధ్రాబ్యాంక్ డైరెక్టర్ గా, పి సి సి కార్యనిర్వహక సభ్యులుగా పి సి సి కార్యదర్శిగా పనిచేసినారని, 2007 లో ఖమ్మం జిల్లా ప్రజాప్రతినిదుల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసనమండలి సభ్యులు ఎన్నికై అనంతరం 2009 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మధిర నియోజకవర్గంలో కంచుకోటను బద్దలుకొట్టి శాసనసభ సభ్యులు గా విజయం సాధించి తన నిరంతర ప్రజాసేవతో మధిర నియోజక వర్గాన్ని కాంగ్రెస్ ఖాతాలోకి మార్చడమే కాకుండా వరుసగా నాలుగు సార్లు శాసనసభ సభ్యులుగా తిరుగులేని విజయం సాధించి రికార్డు సృష్టించిన మహానాయకుడని అన్నారు. ఆయన డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో చీఫ్ విప్ గా, డిప్యూటీ స్పీకర్ గా పని చేశారని,అనంతరం తెలంగాణ శాసనసభలో కాంగ్రెస్ పార్టీ నుండి ప్రతిపక్షనేత పనిచేశారని అనంతరం 2023 ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేపట్టి



ముందుటెండ్లను సైతం లెక్కచేయకుండా ఒక పక్క ఆరోగ్యం సహకరించకపోయినా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 1400 కిలోమీటర్లు పాదయాత్ర సాగించి చరిత్ర సృష్టించి కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టేందుకు ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. డిసెంబర్ నుండి తెలంగాణ రాష్ట్ర నాల్గవ ఉప ముఖ్యమంత్రి గా, ఆర్థిక,ప్రణాళిక,ఇంధన శాఖ మంత్రి గా బాధ్యతలు స్వీకరించి గత ప్రభుత్వంలో అస్తవ్యస్తంగా ఉన్న ఆర్థిక వ్యవస్థను గాడినపెట్టి రాష్ట్ర ఆర్థిక వనరులు సమకూర్చుతూ ,అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళలగా చూస్తూ బడుగు,బలహీన, మరియు అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కొరకు సంక్షేమ పథకాలు అమలు పరుస్తూ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి నిరంతర కృషి చేస్తున్న కృషీవలురని అన్నారు.

అదేవిధంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు.ఆయనను ఆదరించి తిరుగులేని విజయాన్ని అందించిన మధిర నియోజకవర్గ మరియు ఖమ్మం జిల్లా ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెస్తున్నారని, ఆయన సౌమ్యత,నిరాడంబరత మరియు సంయమనం పాటిస్తూ రాజకీయాల్లో ఎంతటి ఆరోపణలు ఎదురైనా తన ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటూ నిబద్ధతతో సమాధానం ఇవ్వడం ఆయన శైలి అని పదవి ఉన్నా లేక పోయిన నిరంతరం ప్రజల కోసం ఆలోచించే ఆయన వ్యక్తిత్వం ,ప్రస్తుత తరం యువ రాజకీయ నాయకులకు ఒక గొప్ప నిదర్శనం మరియు స్ఫూర్తిదాయకం అని ఆయనకు మరొక్క సారి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన మరెన్నో జన్మదినోత్సవాలు జరుపు కోవాలని ఆయనకు ఆ దేవుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని సదా ఆదేవుని దీవెనలు ఉండాలని కోరిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భానోత్ బాలాజీ నాయక్, రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు బి యచ్ రబ్బానీ, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, వేజండ్ల సాయి కుమార్, మొక్క శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య,పుచ్చకాయల వీరభద్రం, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శులు కిలారు అనిల్ కుమార్, పట్టాభి, కళ్ళెం వెంకటరెడ్డి, మాజీ కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వరరావు,యర్రం బాలగంగాధర్ తిలక్, బచ్చలికూర నాగరాజు,జెర్రిపోతుల అంజనీ కుమార్,యడవల్లి నాగరాజు,జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్,వేల్పుల మురలి,మూడుముంతల గంగరాజు యాదవ్,మిక్కిలినేని నరేందర్,బిక్షపతి రాథోడ్,కిలారు వెంకటరమణ,బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, కొట్టే రాజశేఖర్, విప్లవ కుమార్,మద్దినేని రమేష్, క్రాంతి , బద్రీ,మొహమూద్,సంపటం నరసింహారావు, ఫరీద్ ఖాద్రి,యాసబోయిన శ్రీశైలం,దేవత్ దివ్య, దేవత్ శంకర్ నాయక్, జహీర్ భాయ్, పంది రాజు గౌడ్,భానోత్ వినోద ,చంద్రిక,ప్రతిభారెడ్డి, లక్ష్మీ, సుకన్య, అరుణ,గంధం సీతామహాలక్ష్మి,నారాయణమ్మ తదితర నాయకులు పాల్గొన్నారు.



## రూ.60 లక్షల అభివృద్ధి పనులకు నేడు శంకుస్థాపన

**ఏన్కూర్ మండలంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ విస్తృత పర్యటన**

వైరా (వాయిస్ టుడే ప్రతినిధి) : వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మంగళవారం ఏన్కూర్ మండలంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు సంక్షేమ పథకాల లబ్ధిని అర్హులకు చేరవేసే లక్ష్యంతో చేపట్టిన కార్యక్రమాలకు ఆయన శ్రీకారం చుట్టనున్నారు. ఉదయం 10 గంటలకు తిమ్మారావుపేట గ్రామంలో విద్యుత్ ఏడీ కార్యాలయ భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించనున్నారు. అనంతరం ఐటీడీఏ ఇళ్ల పట్టాలు, ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులు, కళ్యాణలక్ష్మి పథకం చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు రూ.60 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేయనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు బురద రాఘవపురం గ్రామంలో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. ఈ సబ్‌స్టేషన్ ద్వారా పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడనుందని అధికారులు పేర్కొంటున్నారు. సాయంత్రం 5 గంటలకు టీమ్ గరుడ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని విజేతలకు బహుమతులు అందజేయనున్నారు. ఈ కార్యక్రమాల్లో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. అభివృద్ధి పనులు వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కార్యాలయం తెలిపింది.

## సత్వర న్యాయానికే లోక్ అదాలత్‌లు

**సీనియర్ సివిల్ జడ్జి నక్కా శ్యాంసుందర్**

**జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన్**



హుజూర్ నగర్, జూన్, 15 (వాయిస్ టుడే ప్రతినిధి): సత్వర న్యాయం అందించడానికి లోక్ అదాలత్ లను నిర్వహిస్తున్నట్లు సీనియర్ సివిల్ జడ్జి నక్కా శ్యాంసుందర్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన్ లు తెలిపారు. సోమవారం స్థానిక న్యాయవాదులతో, పోలీస్ అధికారులతో విడివిడిగా ఏర్పాటుచేసిన లోక్ అదాలత్ సమీక్ష సమావేశాలలో వారు మాట్లాడుతూ పూర్వం రచ్చబండల వద్ద గ్రామ పెద్దలు చేసిన పంచాయతీ తీర్మానాల రూపంలో చట్టబద్ధత కలిగిన మధ్యవర్తిత్వ చట్టం రూపొందించబడినదని ఆ చట్టం ప్రకారం మధ్యవర్తిత్వం ద్వారా కక్షిదారులు తమ వివాదమును పరిష్కరించుకున్నట్లయితే దానికి చట్టబద్ధత లభిస్తుందన్నారు. జనాభా పెరుగుదల మూలంగా వ్యక్తుల మధ్య కక్షలు కార్పణ్యాలు ఏర్పడి వివాదాలు చెలరేగి కేసులు నమోదు అవుతున్నాయని, ప్రజలు శాంతి మార్గాన్ని ఎంచుకునే విధంగా వారిని చైతన్య పరచాలని న్యాయవాదులను వారు కోరారు. కక్షిదారులు న్యాయస్థానాలకు వచ్చే అవసరం లేకుండా గ్రామస్థాయిలోనే వారి వివాదాల పరిష్కారానికి గ్రామ న్యాయాలయాలు ఏర్పాటు చేసే ప్రక్రియ న్యాయ వ్యవస్థ పరిశీలనలో ఉన్నదని వారు వివరించారు. సమాజంలో మార్పులు తీసుకువచ్చే సత్తా కేవలం న్యాయవాదులకు మాత్రమే ఉన్నదని అందుబాటులో ఉన్న నేటి సాంకేతికను ఉపయోగించుకొని వృత్తిపరంగా రాణించాలని అలాగే కక్షిదారులకు సత్వర న్యాయం అందించగలిగితే న్యాయవాది కి వృత్తిపరంగా వ్యక్తిగతంగా సమాజంలో మంచి పేరు లభిస్తుందని న్యాయమూర్తులు పేర్కొన్నారు. ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీ అయ్యే విధంగా న్యాయవాదులు, పోలీస్ అధికారులు విశేషంగా కృషి చేయాలని న్యాయమూర్తులు కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి రమణారెడ్డి, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, సుంకరి ప్రదీప్తి, శృతి, శమీనా, సైదా హుస్సేన్, రామ లక్ష్మారెడ్డి, వెంకటేష్ నాయక్, చందు, సతీష్, వీరు, మహేష్, అడవి రాముడు, రామినేని వెంకటేష్, బ్రహ్మచారి, మీసాల అంజయ్య, నాగపాష, హుజూర్ నగర్, మఠంపల్లి, మేళ్లచెరువు, చింతలపాలెం, గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకీడు, ఎస్సైలు నరేష్, ప్రవీణ్, సైదిరెడ్డి, శ్రీకాంత్ గౌడ్, పరమేష్, నవీన్, న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది అనిత, సుశీల, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.




## వయోవృద్ధులపై అవగాహన సందస్సు

మహబూబ్ జిల్లా జూన్15 (వాయిస్ టుడే) : జడ్చర్ల /నవాబుపేట్ వయోవృద్ధుల వేధింపు నివారణకు కుటుంబ సభ్యులు ప్రభుత్వం మరియు సమాజం సమిష్టిగా కృషి చేయాలని న్యాయ సేవ అధికార సమస్త కార్యదర్శి ఇందిరా అన్నారు జూన్ 15 ప్రపంచ వయోవృద్ధుల వేధింపుల నివారణ దినోత్సవ సందర్భంగా నవాబు పేట్ మండల సీనియర్ సిటిజన్ ఫోరం సమావేశంలో ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నారు ప్రతిరోజు వయోవృద్ధులపై వేధింపులు ఎక్కువైనయని వాటి నివారణకు ప్రభుత్వము మరియు సమాజము సమిష్టిగా కృషి చేయవలసిన అవసరము ఉందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సిటిజన్ ఫోరం ప్రధాన కార్యదర్శి నస్కంటి నాగభూషణం మండల సీనియర్ సిటిజన్ సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు అధ్యక్షుడు కార్యదర్శి లు చేగుళ్లపల్లి నరసింహులు, వెంకటేశ్వర అప్ప, మాజీ జెడ్పిటిసి ఇందిరా దేవి, ఫోరం ఉపాధ్యక్షురాలు సరస్వతి , కార్యనిర్వాక కార్యదర్శి గున్నాల పండరినాథ్ ,కే వేణునాథం, ఎస్సై నరేందర్, ఆర్ ఐ గాయత్రి , పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు



ముదిగొండ మండలం జూన్ 15 వాయిస్ టుడే: ముదిగొండ మండల పరిధిలోని వల్లభి గ్రామ కచేరి సెంటర్‌లో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిచ్చాల బిక్షం, బీసీ సెల్ అధ్యక్షులు కాకర్ల మాధవరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు చేకూరి రామారావు హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం వల్లభి గ్రామ ప్రజల తరపున డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మధిర నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళు ్తన్న అద్భుతమైన నాయకుడు భట్టి విక్రమార్క అని కొనియాడారు. ఆయనకు తెలంగాణ ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**

# పేదింటి ఆడబిడ్డలకు అండగా ప్రజా ప్రభుత్వం

## పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

### 106 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



హనుమకొండ, (వాయిస్ టుడే) : ప్రజా ప్రభుత్వంలో ప్రతి అర్హులైన కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు అందేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక హనుమకొండ ఎమ్మార్వో రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని 106 మంది లబ్ధిదారులకు రూ.1,06,12,296 విలువగల కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. మహిళా సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,ఆ దిశగా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో సంక్షేమ పథకాల అమలులో పార్టీలకు అతీతంగా వ్యవహరిస్తున్నామని,అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి నెల రెండు పర్యాయాలు సీఎం సహాయనిధి,కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని లేదా తమ డివిజన్లలోని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులను సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వ పథకాల అమలులో ఎలాంటి మధ్యవర్తులు,దళారులను నమ్మవద్దని,ప్రతి పథకం పూర్తిగా ఉచితంగానే అమలు అవుతోందని స్పష్టం చేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ప్రక్రియ ఈ నెలలో ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రతి పౌరుడు తన ఓటరు వివరాలను తప్పనిసరిగా పరిశీలించి నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని,అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందడంలో భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఓటరు వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవడం అవసరమని తెలిపారు. ప్రజలు ఓటరు నమోదు ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతాయుతంగా పాల్గొనాలని కోరారు. పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని,ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరే వరకు ప్రజాప్రతినిధులు నిరంతరం కృషి చేస్తారని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్,పోతుల శ్రీమాన్,ఏనుగుల మానస రాం ప్రసాద్, జక్కుల రవీందర్ యాదవ్, విజయ శ్రీ రజాలీ, స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

### గ్రీవెన్స్ డే ద్వారా ప్రజా సమస్యలకు పారదర్శకంగా తక్షణ పరిష్కారం

### నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్



నిర్మల్ జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి) జూన్15: సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఫాలోఅప్ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.



## డిప్యూటీ సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కే.ఆర్


హనుమకొండ, (వాయిస్ టుడే) : తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక మరియు విద్యుత్ శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్ లతో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం,సామాజిక న్యాయం,రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న భట్టి విక్రమార్క మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రగతిలో ఆయన నాయకత్వం మరింత స్ఫూర్తిదాయకంగా కొనసాగాలని,ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో నిండి ఉండాలని ఆకాంక్షించారు.



## జడ్చర్ల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

### ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి

జడ్చర్ల, జూన్ 15 (వాయిస్ టుడే) : జడ్చర్లలో టీపీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్ ) శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పాల్గొన్నారు.ఉదండాపూర్ ప్రాజెక్టు ఆలస్యానికి గత ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని విమర్శించిన ఎమ్మెల్యే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే భూ నిర్వాసితుల కోసం రూ.631 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. జడ్చర్లకు బైపాస్, రెవెన్యూ డివిజన్ కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 20 ఏళ్ల రాజకీయ జీవితం సందర్భంగా జులై 4 లేదా 5న మిడ్జిల్‌లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని, మిడ్జిల్–ఉర్కొండ మండలాలకు భారీ అభివృద్ధి నిధులు మంజూరు కానున్నాయని వెల్లడించారు. రంగనాయకస్వామి గుట్టపై భారీ ఆంజనేయస్వామి విగ్రహం ఏర్పాటు చేస్తామని కూడా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పాల్గొన్నారు.



## వైఎస్సార్ నగర్ పేదల గుడిసెలను కాపాడాలి

### గుడిసె వాసులకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలి

### ప్రజా అవసరాల కోసం ప్రభుత్వ భవనాలు నిర్మించాలి

### కలెక్టర్‌ను కలిసిన కాజీపేట బీఆర్ఎస్ నాయకులు

కాజీపేట, (వాయిస్ టుడే) : కాజీపేట పట్టణ నడిబొడ్డున ఉన్న వైఎస్సార్ నగర్ ప్రభుత్వ భూములపై అధికార కాంగ్రెస్ పార్టీ నేతల కన్ను పడిందని,అక్కడ నివసిస్తున్న గుడిసె వాసులను ఖాళీ చేయించి సుమారు రూ.40 కోట్ల డీల్‌కు ప్రయత్నాలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. స్థానిక మాజీ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ గుడిసెలు ఖాళీ చేయాలని గుడిసెవాసులను బెదిరింపులకు గురిచేస్తున్నారని..ఈ వ్యవహారం వెనుక స్థానిక ఎమ్మెల్యే,మంత్రుల ప్రమేయం ఉందని బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్,సుంచు కృష్ణ,తాజా మాజీ కార్పొరేటర్ సంకు నర్సింగరావు ఆరోపించారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్‌కు గ్రీవెన్స్ సెల్‌లో వినతిపత్రం అందజేశారు. వైఎస్సార్ నగర్‌లో నివసిస్తున్న గుడిసె వాసులను బలవంతంగా తొలగించకుండా కలెక్టర్ జోక్యం చేసుకొని అదే ప్రాంతంలో వారికి ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని కోరారు.

అదేవిధంగా మిగిలిన ప్రభుత్వ భూమిలో ప్రజలకు ఉపయోగపడే విధంగా 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ జూనియర్ కళాశాల,కాజీపేట ఏసీపీ కార్యాలయం ,ఐటీఐ, ఎమ్మార్వో కార్యాలయం,ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌తో పాటు ఇతర ప్రభుత్వ సమీకృత భవనాలను ఒకేచోట ఏర్పాటు చేయాలని కాజీపేట ప్రజల తరపున డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. కలెక్టర్ ను కలిసిన వారిలో బీఆర్ఎస్ అర్బన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గబ్బెటశ్రీనివాస్,ఎం.డి అఫ్జల్ పాషా,డివిజన్ అధ్యక్షులు పాలడుగుల శివకుమార్,బెదరకోట రంజిత్,పాము రాజేష్,తండమల్ల వేణు,నీరటి పావని,గబ్బెట కరుణ్ (సిద్ధు),మంద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## సమయపాలన పాటించని ఉద్యోగులపై మేయర్ ఆగ్రహం

### సకాలంలో విధులకు హాజరు కావాలని ఆదేశం

కరీంనగర్, జూన్ 15(వాయిస్ టుడే): నగరపాలక సంస్థలో కొంతమంది ఉద్యోగులు,అధికారులు విధి నిర్వహణకు సరైన సమయానికి హాజరు కావడం లేదనే సమాచారంతో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యాలయంలో పలువురు ఉద్యోగులు నిర్ణీత సమయానికి హాజరు కాకపోవడాన్ని గమనించిన మేయర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రభుత్వ సేవలో ఉన్న ప్రతి ఉద్యోగి సమయపాలన పాటించడం విధిగా భావించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని సూచించారు. నగరపాలక సంస్థలో ప్రజలకు సంబంధించిన అనేక సేవలు ప్రతిరోజూ అందించాల్సి ఉంటుందని, ఉద్యోగులు ఆలస్యంగా రావడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని మేయర్ పేర్కొన్నారు.ఇకపై అన్ని శాఖల అధికారులు,సిబ్బంది నిర్ణీత సమయానికి విధులకు హాజరై తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. అనవసరంగా ఆలస్యంగా హాజరయ్యే ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలు తీసుకునేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని మేయర్ స్పష్టం చేశారు. ప్రజాసేవలో క్రమశిక్షణ, బాధ్యతాయుతంగా వ్యవహరించడం ప్రతి ఉద్యోగి విధి అని ఆయన పేర్కొన్నారు.



## ప్రభుత్వ విద్య బలోపేతానికి చర్యలు చేపట్టాలి

### ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి

### ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

### నిర్మల్ జిల్లా లొ వున్నా పి జికళాశాలను పునఃప్రారంభించాలి

నిర్మల్ జిల్లా ( వాయిస్ ప్రతినిధి) జూన్15: అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏ ఐ స్ ఫ్ నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు జిల్లా కేంద్రంలో విద్యా సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ విద్యార్థి సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు మరియు ప్రతినిధులు పాల్గొని విద్యారంగ సమస్యలపై విస్తృతంగా చర్చించారు. సమావేశంలో ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న మౌలిక సదుపాయాల కొరత, ఉపాధ్యాయుల ఖాళీలు, తాగునీరు, మరుగుదొడ్లు, తరగతి గదుల సమస్యలు తదితర అంశాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

అలాగే ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మార్చుతున్నాయని పేర్కొంటూ, ఫీజుల నియంత్రణ కోసం ప్రత్యేక చట్టాన్ని ప్రభుత్వం తీసుకురావాలని సమావేశం అభిప్రాయపడింది. విద్యార్థులు, తల్లిదండ్రులపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించే విధంగా కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. నిర్మల్ జిల్లాలో గతంలో పనిచేసిన పీజీ కళాశాలను తిరిగి ప్రారంభించాలని, జిల్లా విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు కల్పించాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిద్ధం ఏ ఐ స్ ఫ్ నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కైలాస్ మరియు ఎయిమ్ ఏ ఐ స్ ఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు అస్లాం మరియు ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు దిగంబర్, ఏ ఐ పి ఎస్ యూజిల్లా అధ్యక్షుడు పరమేశ్వర్, జిల్లా పి డి ఎస్ యూ అధ్యక్షుడు కిరణ్, టిఆర్ఎస్ వి జిల్లా అధ్యక్షులు సోయబ్ నాయకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## ఇద్దరు యువకులు అదృశ్యం

### పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు.. ఎదురుచూస్తున్న తల్లిదండ్రులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్15: నిర్మల్ జిల్లా బాసర గ్రామానికి చెందిన ఆస్టం అఖిల్, పర్వతొల్ల బోజన్న అనే ఇద్దరు యువకులు గత రెండు రోజులుగా కనిపించడం లేదనీ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన యువకులు బాసర రైల్వే స్టేషన్ నుండి దేవగిరి ట్రైన్ ఎక్స్ప్రెస్ లో బయలుదేరిన ఇద్దరు యువకులు కామారెడ్డి జిల్లాలో ఓ ప్రైవేట్ షాపులో పొట్టకూటి కోసం పనిచేద్దామని వెళ్లారు.దీంతో అక్కడ పని దొరకకపోవడంతో తిరుగు ప్రయాణంలో బాసర రైల్వే స్టేషన్ లో ట్రైన్ దిగివలసి ఉండగా మహారాష్ట్ర వైపు ఇద్దరు యువకులు బయలుదేరినట్లు స్థానికులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. దీంతో సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వారి ఫోన్ స్విచ్ ఆఫ్ కావడంతో తల్లిదండ్రులు మహారాష్ట్రలోని నాందేడ్, పర్భని,జాల్నా తదితర ప్రాంతాల్లో వెతికిన ఆచూకీలాభ్యం కాలేదు.దీంతో బాసర, మహారాష్ట్రలోని పలు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు ఎవరికైనా ఆచూకీ దొరికినట్లైతే పోలీసులకు సమాచారం ఇవ్వండి అని కుటుంబ సభ్యులు కోరారు.

### మా కొడుకులు ఎక్కడ ఉన్న త్వరలో ఇంటికి రండి..

ఎంతో కష్టపడి మా బిడ్డలను చదివించామని అయినప్పటికీ ఏదో ఒక పని చేస్తామంటే కాదనక వెళ్లారని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. స్నేహితులు దూరపు బంధువులు గత రెండు రోజులుగా సమాచారం తెలుసుకున్న ఫలితం లేకుండా పోయిందని బిక్కుబిక్కుమంటూ కుటుంబ సభ్యులు యువకుల కోసం ఎదురుచూస్తున్నారు.

## నిర్మల్‌లో రవాణా శాఖ అధికారులు స్పెషల్ డ్రైవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్15: నిర్మల్ జిల్లా పాఠశాలలో ఉన్న ప్రారంభమైన మీ పద్యంలో విద్యార్థుల భద్రత ను దృష్టిలో ఉంచుకొని నిర్మల్ జిల్లాల్లో ఆర్టిఏ అధికారులు సోమవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నిర్మల్ లో ఆసిఫ్ బైంసా పట్నంలో ఏ ఎమ్ వి ఐ లు రజనీకాంత్ తనిఖీలు చేపట్టారు. ఫిట్నెస్ సరైన పత్రాలు లేని విజేత హై స్కూల్ విజయ హై స్కూల్ గౌతమి హై స్కూల్ శ్రీ మేధా హై స్కూల్ కు చెందిన బస్సులను సీజు చేశారు ఫిట్నెస్ లేకుండా పలు పాఠశాల బస్సుల్లో విద్యార్థులను రవాణా చేస్తున్నట్లు గుర్తించారు ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.



## ఆలూర్ ట్రాక్టర్ ఓనర్స్ నూతన కార్యవర్గం

రాయికల్ మండలంలోని ఆలూరు గ్రామ ట్రాక్టర్ సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు చేశారు. అధ్యక్షులు ఎలిపెద్ది తిరుపతి, కార్యదర్శి ఏనుగు చిన్న అంజిరెడ్డి. ఇట్టి సందర్భంగా కార్యవర్గం ఊరులో రానున్నది కేజీవీల్ సమయం కబడ్డీ రోడ్లు ఖరాబ్ కాకుండా జాగ్రత్తలు రోడ్లు పాడుచేయద్దు అని సభ్యులందరికి విజ్ఞప్తి చేశారు. గ్రామంలో తీసుకున్న ప్లాస్టిక్ నివారణకు తమవంతు భాగస్వామ్యం గా 500 నీళ్ల గ్లాసులు అందజేస్తామని కార్యవర్గ సభ్యులు గ్రామ తెలిపారు.